చెక్కును అందజేస్తున్న కలెక్టర్ సృజన, మేయర్, ఎమ్మెల్యే

సాగని పనులు...

- నత్త నడకన 'గడప గడపకు' పనులు
- పరిష్కారం కాని సమస్యలు

ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులు 'గడప గడపకు మన ప్రభుత్వం' పేరుతో ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రచారం నిర్వహించారు. ఆ సమయంలో పలు ప్రాంతాల్లో అవసరమైన పనులకు ప్రతిపాదనలు పంపారు. ప్రభుత్వం ఒక్కో సచివాలయానికి రూ.2లక్షలు చొప్పున నిధులు మంజూరు చేసింది. మంజూరైన పనులు నత్తనడకన సాగుతున్నాయి. దీంతో ప్రజల సమస్యలు పరిష్కారం కాకుండా ఉండిపోయాయి....

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

కర్నూలు జిల్లాలో 470 సచివాలయాల పరిధిలో ప్రజాప్రతినిధులు ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలు తెలుసుకొన్నారు. 314 సచివాలయాల పరిధిలో మంచినీరు, పైపులైన్ల విస్తరణ, తాగునీటి బోర్లు, రహదారులు, సీసీ రోడ్లు, మురుగు కాల్వలు తదితరాలకుగాను రూ.130 కోట్ల అంచనాతో 2,454 రకాల పనులు ప్రతిపాదించి ఆన్‌లైన్‌లో పొందుపరిచారు. ఇందులో కలెక్టర్ ఆమోదంతో రూ.75.87 కోట్లతో 1,560 పనులు మంజూరయ్యాయి. ఏడాదిన్నరకు పైగా పనులు సాగుతూనే ఉన్నాయి.. ఇప్పటివరకు రూ.18.79 కోట్లు వెచ్చించి 363 పనులే పూర్తి చేశారు. 1,197 పనులు వివిధ దశల్లో ఉన్నాయి. ఆదోని నియోజకవర్గంలో మొత్తం రూ.12.10 కోట్లతో 197 పనులకు ప్రతిపాదనలు పంపగా వాటిలో రూ.5.84 కోట్లతో 121 పనులు మంజూరయ్యాయి. మంజూరైన వాటిలోనూ రూ.1.86 కోట్లకు సంబంధించిన 36 పనులు మాత్రమే పూర్తయ్యాయి. కర్నూలు నియోజకవర్గంలో మొత్తం రూ.32.47 కోట్లతో 511 పనులకు ప్రతిపాదనలు పంపగా రూ.12.99 కోట్లతో 228 పనులు మంజూరయ్యాయి. వాటిలో రూ.5.15 కోట్లకు సంబంధించిన 103 పనులు పూర్తయ్యాయి. మంత్రాలయం నియోజకవర్గంలో మొత్తం రూ.8.09 కోట్లతో 178 పనులకు ప్రతిపాదనలు పంపగా రూ.6.74 కోట్లతో 146 పనులు మంజూరయ్యాయి. వాటిలోనూ రూ.1.05 కోట్లకు సంబంధించిన 30 పనులు మాత్రమే పూర్తయ్యాయి. పత్తికొండ నియోజకవర్గంలో మొత్తం రూ.17.45 కోట్లతో 420 పనులకు ప్రతిపాదనలు పంపగా వాటిలో రూ.10.94 కోట్లతో 257 పనులు మంజూరయ్యాయి. వాటిలో రూ.1.32 కోట్లకు సంబంధించిన 27 పనులు మాత్రమే పూర్తయ్యాయి. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో మొత్తం రూ.6.6 కోట్లతో 112 పనులకు ప్రతిపాదనలు పంపగా వాటిలో రూ3.97 కోట్లతో 72 పనులు మంజూరయ్యాయి. వాటిలో రూ0.60 కోట్లతో 13 పనులు మాత్రమే పూర్తయ్యాయి. పాణ్యం నియోజకవర్గంలో రూ.28.59 కోట్లతో 461 పనులకు ప్రతిపాదనలు పంపగా వాటిలో రూ.19.11 కోట్లతో 335 పనులు మంజూరయ్యాయి. వాటిలో రూ.7.45 కోట్లకు సంబంధించిన 125 పనులు పూర్తయ్యాయి. కోడుమూరు నియోజకవర్గంలో రూ.8.31 కోట్లతో 179 పనులకు ప్రతిపాదనలు పంపగా వాటిలో రూ.5.65 కోట్లతో 141 పనులు మంజూరయ్యాయి. వాటిలోనూ రూ.0.60 కోట్లకు సంబంధించిన 13 పనులు మాత్రమే పూర్తయ్యాయి.

ఆదోని మండలం ఆరేకల్‌లో 'గడప గడపకు'లో ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి (ఫైల్)

మంత్రి ఇలాకాలోనూ అంతే...

రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆలూరు నియోజకవర్గంలోనూ పరిస్థితి అలాగే ఉంది. ఆలూరు నియోజకవర్గంలో మొత్తం రూ.16.52 కోట్లతో 396 పనులకు ప్రతిపాదనలు పంపగా రూ.10.66 కోట్లతో 260 పనులు మంజూరయ్యాయి. వాటిలోనూ రూ.0.74 కోట్లకు సంబంధించిన 16 పనులు మాత్రమే ఇప్పటి వరకూ పూర్తయ్యాయి. పనులు పూర్తికాకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

పూర్తయిన పనుల వివరాలు ఇలా..

నియోజకవర్గం	ప్రతిపాదించిన పనులు	మంజూరైనవి	పూర్తయినవి
ఆలూరు	396	260	16
ఆదోని	197	121	36
కర్నూలు	511	228	103
మంత్రాలయం	178	146	30
పత్తికొండ	420	257	27
ఎమ్మిగనూరు	112	72	13
కోడుమూరు	179	141	13
పాణ్యం	461	335	125

లా నేస్తం ద్వారా రూ.40.50 లక్షలు జమ

- కలెక్టర్ డాక్టర్ సృజన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

వైఎస్ఆర్ లా నేస్తం పథకం ద్వారా జిల్లాలో 135 మంది జూనియర్ న్యాయవాదులకు రూ.40,50,000 బ్యాంకు ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం జమ చేసిందని కలెక్టర్ డాక్టర్ జి.సృజన పేర్కొన్నారు. సోమవారం వైఎస్ఆర్ లా నేస్తం పథకం రెండో విడత నగదు మొత్తాన్ని ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి విడుదల చేశారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి వీక్షించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన, నగర మేయర్ బివై.రామయ్య, ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్, జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన, నగర మేయర్ ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ రూ.40.50 లక్షల మెగా చెక్కును జూనియర్ న్యాయవాదులకు అందించారు. వైఎస్ఆర్ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు సువర్ణరెడ్డి, సీనియర్ న్యాయవాదులు సూర్యనారాయణ రెడ్డి, షాషావలి, డిఎల్‌డిఒ బాలకృష్ణ, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

ఇటుక బట్టీలో ఇద్దరు వలస కూలీలు మృతి

- కూలీల కుటుంబానికి రూ.20 లక్షలు చెల్లించాలి : సిపిఎం

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

ఓర్వకల్లు మండలం సోమయాజులపల్లి సమీపంలో ఇటుకల బట్టీలలోఉన్న వాటర్ ట్యాంక్ గోడ కూలి తెలంగాణకు చెందిన ఇద్దరు కూలీలు మృతి చెందారు. సోమయాజుల పల్లె సమీపంలో సుబ్బారెడ్డి, ప్రసాద్ రెడ్డి ల ఇటుకలబట్టీలో తెలంగాణ రాష్ట్రం గద్వాల్ జిల్లా , మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించిన వలస కూలీలు నందు (14), సునిత (35) వీరిద్దరూ నీళ్ల ట్యాంకు వద్ద బట్టలు ఉతుకుతూ ఉండగా ఒక్కసారిగా గోడకూలి ఇద్దరు చనిపోయారు. విషయం తెలుసుకున్న సిపిఎం నాయకులు నాగన్న ,మధుసూదన్ ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడ ఉన్న ట్యాంకును ఇటికలతో కట్టడంతో , అది నిర్మాణం చేపట్టి 15 సంవత్సరాలు కావస్తుండడంతో నీళ్ల ఒత్తిడికి తట్టుకోలేక ఒక్కసారిగా పడిపోయిందన్నారు. దీనిని కడ్డీలతో నిర్మాణం చేపట్టి ఉంటే పడి ఉండేది కాదని అన్నారు. ఎటువంటి సపోర్ట్ లేకపోవడంతో పడిపోవడం, ఇటకల బట్టి యాజమాన్యం నిర్లక్ష్యం వల్లనే జరిగిందని విమర్శించారు. ఇప్పటికైనా ఇటకలబట్టి యజమానులపై తగు చర్యలు తీసుకొని, చనిపోయిన కార్మిక కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ .20 లక్షల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

కుల దురహంకార హత్యలు పట్టవా..?

- కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్‌బాబు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

జిల్లాలో దళితులపై జరుగుతున్న కుల దురహంకార దాడులు, హత్యలు జిల్లా స్థాయి అధికారులకు, ప్రధానంగా కలెక్టర్, ఎస్‌పి, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులకు పట్టవా అని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఆనంద్ బాబు, జిల్లా ఉపాధ్యక్షులు బి కరుణాకర్ ప్రశ్నించారు. కుల దురహంకార దాడికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మరణించిన మేఘన మృతి పైన కెవిపిఎస్ జిల్లా కమిటీ ఆవేదన వ్యక్తం చేసింది. కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఆనంద్ బాబు మాట్లాడుతూ కర్నూలు నగరంలోని వీకర్ సెక్షన్ కాలనీలో నివాసం వుండే వడ్డే హరికృష్ణ ప్రేమ పేరుతో వంచించి, మోసం చేసి ఎస్‌సి మేఘనను వివాహం చేసుకున్నాడన్నారు. పెద్దల సమక్షంలో వద్దనుకుని వేరుపడిన తర్వాత రోజువారీగా వెంటపడి తిరిగి ఆమెను తన ఇంటికి తీసుకుని వెళ్లాడన్నారు. కుల దురహంకారులైన హరికృష్ణ తల్లిదండ్రులతో కలిసి డిసెంబర్ 5న తమ ఇంట్లోని టీవీని అమర్చే స్టాండ్‌తో రాక్షసంగా దాడి చేయడంతో చెవి తెగిపోయి, గడ్డం పగిలిపోయి అక్కడే రక్తపు మడుగులో కుప్ప కూలిపోయిందన్నారు. ఘటన అనంతరం పోలీసులు స్పందించి కేసును నమోదు చేసినా, జిల్లా కలెక్టర్ , జాయింట్ కలెక్టర్, ఎస్‌పి, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు మృత్యువుతో పోరాడుతున్న మేఘనను కనీసం పరామర్శించనూ లేదన్నారు. దళితులపై దాడుల పట్ల జిల్లా స్థాయి అధికారులకు ఉండే శ్రద్ధ దీన్నిబట్టి అర్థమవుతోందన్నారు. నిందితులను కఠినంగా శిక్షించడంతోపాటు, మేఘన కుటుంబాన్ని ఆదు కోవాలని, కనీసం చలనం లేని సాంఘిక సంక్షేమ శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహి స్తామని హెచ్చరించారు.

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

స్పందన అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

- జెసి నారపురెడ్డి మౌర్య

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జగనన్నకు చెబుదాం - స్పందన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన 'జగనన్నకు చెబుదాం-స్పందన' కార్యక్రమంలో ప్రజల నుంచి జెసి వినతులను స్వీకరించారు. ఆమె మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం - స్పందన అర్జీలు రీ ఓపెన్ కాకుండా అర్జీదారులు సంతృప్తి చెందే స్థాయిలో నాణ్యతతో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించడంతో పాటు స్పష్టంగా ఎండార్స్‌మెంట్ అందచేయాలని సూచించారు. నిర్ణీత గడువులోపు అర్జీలను పరిష్కరించాలన్నారు. డిఆర్‌ఒ మధుసూదన్ రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు అర్జీలను స్వీకరించారు.

వినతులు స్వీకరిస్తున్న జెసి నారపురెడ్డి మౌర్య

ఎఎల్‌టిటిసిని డాట్ స్వాధీనం చేసుకోరాదు

- భోజన విరామంలో బిఎస్‌ఎన్‌ఎల్ ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

రూ.400కోట్ల విలువ చేసే ఎఎల్‌టిటిసి 40 ఎకరాల స్థలాన్ని డాట్ స్వాధీనం చేసుకోరాదని బిఎస్‌ఎన్‌ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్.రామరాజు, ఎన్ఎఫ్‌టిఇ బిఎస్‌ఎన్‌ఎల్ జిల్లా కార్యదర్శి కె. ఆదినారాయణ చెప్పారు. సోమవారం కర్నూలు జిల్లా బిఎస్‌ఎన్‌ఎల్ ఉద్యోగులందరూ కలిసి ఎయుఎబి ఆలిండియా పిలుపు మేరకు, ఎఎల్‌టిటిసి ఘజియాబాద్ కాంపస్ మొత్తాన్ని బిల్డింగులతో సహా డిపార్మెంట్ ఆఫ్ టెలికాం స్వాధీన పరచుకోవడానికి, ప్రెసిడెన్షియల్ ఉత్తర్వులను జారీ చేయడాన్ని నిరసిస్తూ సోమవారం జిఎం కార్యాలయం దగ్గర 12-45 గంటలకు మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమాన్ని ఇయు జిల్లా కార్యదర్శి ఎన్. రామరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎఎల్‌టిటిసి ట్రైనింగ్ సెంటర్‌ను డాట్ డిపార్టుమెంట్ ఆఫ్ టెలికాం స్వాధీనం చేసుకోవడానికి వ్యతిరేకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఎఎల్‌టిటిసి ట్రైనింగ్ సెంటర్ భూముల సమస్య సంబంధించి ఈఏడాది డిసెంబర్ 8న సెక్రటరీ, టెలికాం, ఎయుఎబి మధ్య చర్చలు జరిగాయన్నారు. టెలికాం సెక్రటరీ ఈ సమస్య విషయంలో ఎలాంటి పరిష్కారం చూపలేదన్నారు. ఈనెల 9న ఆన్‌లైన్‌లో జరిగిన ఎయుఎబి సమావేశంలో ఈ విషయం చర్చించారన్నారు. డిటైల్ గా చర్చించిన తర్వాత ఎఎల్‌టిటిసిని డాట్ స్వాధీనం చేసుకోరాదని డిమాండ్ చేస్తూ పెద్దఎత్తున ప్రదర్శనలను భారీగా నిర్వహించాలని సమావేశం ఏకగ్రీవంగా నిర్ణయించిందన్నారు. ఎన్ఎఫ్‌టిఇ బిఎస్‌ఎన్‌ఎల్ జిల్లా కార్యదర్శి కె. ఆదినారాయణ సంచార్‌నిగం ఎగ్జిక్యూటివ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా జిల్లా కార్యదర్శి మునిస్వామి, సేవా జిల్లా అధ్యక్షుడు కళ్యాణ్ చక్రవర్తి, బిఎస్‌ఎన్‌ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు భాస్కర్ రెడ్డి, ఎన్ఎఫ్‌టిఇ జిల్లా అధ్యక్షులు పుల్లంరాజు, సంచార్‌నిగం జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ, బిఎస్‌ఎన్‌ఎల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

నిరసన చేపడుతున్న నాయకులు

ధనలక్ష్మి బ్యాంకును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్, అధికారులు

బ్యాంకు ను ప్రారంభించిన ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూలు విద్యానగర్‌లో ఏర్పాటు చేసిన నూతన ధనలక్ష్మి బ్యాంకును రిబ్బన్ కట్ చేసి ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్ ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన బ్రాంచ్ ఏర్పాటు చేసిన సందర్భంగా ధనలక్ష్మి బ్యాంకు ఆఫీసర్లను అభినందించారు. నగర ప్రజలు బ్యాంక్ సేవలను ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కార్పొరేటర్ విజయలక్ష్మి, కార్పొరేటర్‌వాసు, జనరల్ మేనేజర్ చంద్రన్, సత్యనారాయణ రీజినల్ హెడ్, ఎపి , తెలంగాణ చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్ రెడ్డి, వైసిపి నాయకులు కృష్ణకాంత్ శర్మ, బుల్లెట్ మహబూబ్, కృష్ణ , తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

తహశీల్దారుకు ఫీల్డ్ అసిస్టెంట్ల వినతి

ప్రజాశక్తి- మద్దికేర

మద్దికేర మండల కేంద్రంలో ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పించాలంటూ తహశీల్దార్ నాగభూషణంకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గత 17 సంవత్సరాలు నుండి ఫీల్ అసిస్టెంట్ ఉద్యోగాన్ని నమ్ముకుని పథకం ముందంజలో ఉండుటకు కూలీలకు పని కల్పించటలో పని దినాలో ఎక్కువ కల్పించటలో దేశంలోనే రాష్ట్రాన్ని మొదటి స్థానం ఉండుటకు ప్రగతి సాధిస్తూ కృషి చేస్తున్నామని అన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు చేస్తున్న కృషిని గుర్తించి కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలన్నారు. ఎన్ఎంఎంఎస్ యాప్‌లో వస్తున్న సాంకేతిక సమస్యల వలన చేసిన పనులకు కూలీల హాజరు పని ప్రదేశంలో ఫోటోలు అప్లోడ్ కాక కూలీల హాజరు శాతం తగ్గిపోతుందన్నారు. తద్వారా ఫీల్డ్‌అసిస్టెంట్లు మండేస్ రీచ్ కాక డి గ్రేడ్ అవుతున్నామని, మ్యాన్ డేస్ టార్గెట్ విధానం రద్దు చేయాలని, మా న్యాయమైన డిమాండ్లు అమలు చేయాలని కోరారు. అర్హత అనుభవం కలిగిన వారికి ప్రమోషన్లు ఇవ్వాలని, క్యాష్ లెస్ హెల్త్ కార్డు సౌకర్యం కల్పించాలన్నారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలో ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పాలకులు రైతుల ఆత్మహత్యలను నివారించాలి

కర్నూలు లో సాంస్కృతిక ఉత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

ఇటీవల కాలంలో దేశంలో, రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు పెరిగిపోయాయని వక్తలు అభిప్రాయం వ్యక్తం చేశారు. రైతుల ఆత్మహత్యల నివారణకు పాలక ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈనెల 15 నుండి ప్రారంభం కానున్న అఖిల భారత కిసాన్ సభ జాతీయ కౌన్సిల్ సమావేశాల సందర్భంగా సోమవారం కర్నూలు నగరంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద సాంస్కృతిక ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు ఎంపి బసవరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రవీంద్ర విద్యాసంస్థల అధినేత జి.పుల్లయ్య భారత్ ఆగ్రోస్ సిఎండి, మైనార్టీ నాయకులు వాహిద్ హుస్సేన్, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ప్రభాకర్ రెడ్డి ,నంద్యాల జిల్లా కార్యదర్శి ఎ. రాజశేఖర్, సుందరయ్య స్ఫూర్తి కేంద్రం జిల్లా నాయకులు జె ఎన్.శేషయ్య పాల్గొన్నారు. సాంస్కృతిక ఉత్సవాలు ప్రారంభం నేపథ్యంలో ముందుగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి ముఖ్య అతిథులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి పుల్లయ్య, వాహిద్ హుస్సేన్ మాట్లాడుతూ రైతులు బాగుంటేనే దేశం బాగుంటుందన్నారు. రైతుల సంక్షేమానికి పాలకులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇటీవల కాలంలో వర్షాలు సరిగ్గా కురవకపోవడంతో రైతులు పంటల సాగుకు చేసుకునేందుకు తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. నకిలీ విత్తనాలు ఎరువులు మందులతో పంటలు సాగు చేయడంతో రైతులు నష్టపోతున్నారని పేర్కొన్నారు. రైతులు సాగు చేసే పంటలకు కనీసం మద్దతు ధర కల్పించడమే కాకుండా అవసరమైన సబ్సిడీలను కూడా మరింతగా ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ఎఐకెఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశాలకు కర్నూలు వేదిక కావడం ఎంతో అభినందనీయమన్నారు. రైతుల సమస్యలపై చర్చించి ప్రభుత్వాలకు తగు సూచనలు ఈ సమావేశాల్లో ద్వారా అందజేయాలని కోరారు. ప్రజానాట్య మండలి కళాకారుల కళారూపాల ప్రదర్శన నిర్వహించారు. రవీంద్ర పాఠశాల విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. న్యూ పవర్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో మోడరన్ డాన్స్ , యోగివేమన నృత్య రూపకం అందరినీ ఆకట్టుకున్నాయి. మూడు రోజులపాటు ఈ సాంస్కృతిక ఉత్సవాలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.

విద్యార్థుల నృత్య ప్రదర్శన

సి బెళగల్‌లో ఎఐకెఎస్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న గురుశేఖర్

ఎఐకెఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశాలకు తరలి రావాలి

ప్రజాశక్తి-సి బెళగల్: ఈ నెల 15,16,17 తేదీలలో కర్నూలులో జరిగే జాతీయ కౌన్సిల్ సమా వేశాలకు వేలాదిగా కదలిరావాలని రజక వృత్తి దారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గురు శేఖర్ ప్రజలకు, రైతులకు పిలుపునిచ్చారు. సోమవారం ఎఐకెఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశాల పోస్టర్‌ను సిబెళగల్‌లో విడుల చేశారు. కొత్తకోటలో మా నమ్మకం నువ్వే జగనన్న,మళ్ళీ జగనన్న ఎందుకు కావాలనే కార్యక్రమాలను ఎమ్మెల్యే సుధాకర్ చేపట్టారు. తహసీల్దార్ శేషఫణి స్పందనలో15 వినతులు స్వికరించారు. సంఘాలలో ఎస్ఐ మన్మధ విజయ్ అడివేప్ప నుంచి 15 టేట్రా కర్ణాటక మద్యం అమ్ముతుండగా పట్టేసి కేసునమోదు చేశారు

104 ఉద్యోగుల పోరాటం ఆగదు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

104 ఉద్యోగుల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పోరాటం ఆగదని 104 యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణారెడ్డి ,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజిబాబు అన్నారు. సోమవారం యూనియన్ జిల్లా కోశాధికారి చంద్రహాస అధ్యక్షతన కార్మిక కర్షక భవన్ నందు 104 ఉద్యోగుల సమావేశం నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఆందోళనలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు. 104 వ్యవస్థను ప్రభుత్వమే నేరుగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. 104 ఉద్యోగులను ఆప్కాస్‌లో విలీనం చేయాలని కోరారు. గతంలో ముఖ్య మంత్రి ఇచ్చిన హామీ ప్రకారం ఆప్కాస్‌లో విలీనం చేస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. పిఎఫ్ ,ఇఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. 104లో పనిచేస్తున్న డిఇఒలకు వెయిటేజ్ మార్కులు ఇచ్చి ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ప్రాధాన్యత కల్పించాలని కోరారు. రాబోయే కాలంలో నిర్వహించే కార్యక్రమాలలో కార్యకర్తలు అందరూ పాల్గొనాలని కోరారు. 104 యూనియన్ జిల్లా కార్యదర్శి పెద్దయ్య మాట్లాడారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 104 ఉద్యోగులు పాల్గొన్నారు.

కల్లూరు తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఎ-నాగులాపురం ప్రజలు

స్మశాన వాటిక కోసం ధర్నా

ఎ-నాగలాపురం వాసుల ఆందోళన

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కల్లూరు మండలం ఎ- నాగలాపురం గ్రామానికి స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని ఆ గ్రామస్తులు డిమాండ్ చేశారు. సోమవారం కల్లూరు మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట గ్రామస్తులు స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని కోరుతూ ధర్నా చేశారు. గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామ సమీపంలోని గత కొన్నిల్లుగా 15 సెంట్ల భూమిలో అంత్యక్రియలు నిర్వహించే వారమని తెలిపారు. సదరు స్థలం పెద్దపాడు గ్రామానికి చెందిన రైతు శ్రీధర్ రెడ్డికి సంబంధించిన పట్టా పొలం కావడంతో అంత్యక్రియలకు అభ్యంతరం తెలిపారని చెప్పారు. దీంతో గ్రామంలో మరణించిన వారిని ఖననం చేసేందుకు చాలా ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. వెంటనే గ్రామానికి అవసరమైన స్థలాన్ని స్మశాన వాటికకు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం రెవెన్యూ అధికారులకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు వెంకటేశ్వర్ రెడ్డి, నరసింహులు రెడ్డి ,రాఘవేందర్ రెడ్డి, చక్రపాణి రెడ్డి, రామాంజనేయులు, మహేంద్ర సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపిని గెలిస్తే భవిష్యత్తు

భవణ నిర్మాణ కార్మికులతో టిజి.భరత్

ప్రజాశక్తి- కర్నూలు హాస్పిటల్ : రాష్ట్రంలో భవన నిర్మాణ రంగానికి ఊపిరి పోయాలంటే తెలుగుదేశం పార్టీ గెలవాలని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టిజి భరత్ అన్నారు. సోమవారం నగరంలోని జొహరాపురంతో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన గౌండాలు, కార్పెంటర్లు, భవన నిర్మాణ రంగంలో పనిచేసే వాళ్లు టిడిపి నేత మెహబూబ్ ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. మౌర్య ఇన్‌లో టిజి భరత్ వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. టిజి.భరత్ మాట్లాడుతూ టిడిపి గెలిస్తే భవన నిర్మాణ రంగానికి న్యాయం దక్కుతుందన్నారు. ఇసుకను ఉచితంగా అందిస్తామన్నారు. భవన నిర్మాణ కార్మికులకు మంచి పనులు దొరుకుతాయన్నారు. ఇక కర్నూలులో తాను ఎమ్మెల్యేగా గెలిస్తే ఇక్కడికి కంపెనీలు తీసుకురావడమే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. పార్టీలో చేరిన వారిలో అబ్దుల్లా, రఫిక్, అఫ్రోజ్, జాకీర్, సోహేజ్, అల్తామాస్, కలాం, మస్తాన్ టీంలు ఉన్నాయి.

టిడిపిలో చేరి భవననిర్మాణ కార్మికులు

కిట్లను పంపిణీ చేస్తున్న వైసిపి నాయకులు

క్రీడా నైపుణ్యం పెంపునకే 'ఆడుదాం ఆంధ్ర'

- వైసిపి మండల ఇన్‌ఛార్జీ మురళీ మోహన్ రెడ్డి

ప్రజాశక్తి - కోసిగి

గ్రామీణ క్రీడాకారుల నైపుణ్యాన్ని పెంపొందించేందుకు 'ఆడుదాం ఆంధ్ర' దోహదపడుతుందని వైసిపి మండల ఇన్‌ఛార్జీ పి.మురళీ మోహన్ రెడ్డి తెలిపారు. సోమవారం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు కోసిగి మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపిడిఒ రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన 'ఆడుదాం ఆంధ్ర' కిట్ల పంపిణీ చేపట్టారు. పి.మురళీ మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈనెల 15 నుంచి ఫిబ్రవరి 2 వరకు 'ఆడుదాం ఆంధ్ర' నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు పేర్ల నమోదుకు ఈనెల 13 వరకు అవకాశం ఉందని చెప్పారు. క్రికెట్, వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, బాడ్మింటన్ వంటి ఆటలు ఉంటాయని తెలిపారు. ఈనెల 15 నుంచి 19 వరకు 6 రోజుల పాటు సచివాలయ స్థాయిలో, ఈనెల 21 నుంచి జనవరి 10 వరకు 26 రోజుల పాటు మండల స్థాయిలో ఆటలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పురుషులు, మహిళలు పాల్గొనే ఆటలను ఎంపిక చేసుకున్న వారు ఆయా సచివాలయ అధికారులను సంప్రదించాలని తెలిపారు. గ్రామీణ క్రీడాకారులు ఈ గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం నాయకుల చేతుల మీదుగా 'ఆడుదాం ఆంధ్ర' కిట్లను పంపిణీ చేశారు. ఎంపిపి ఈరన్న, ఆర్లబండ సహకార సంఘం అధ్యక్షులు నరసింహులు, మహంతేష్ స్వామి, షౌకత్ అలీ, మాణిక్యరాజు, బుళ్లి నరసింహులు, హోళగుంద కోసిగయ్య, బసిరెడ్డి, ముకుంద కృష్ణమూర్తి, దొడ్డి నర్సన్న, నరసింహులు గౌడ్, కాంట్రాక్టు నాగరాజు, సోఫీ, అగసనూరు ఉలిగయ్య, ముగలదొడ్డి సోమేష్ పాల్గొన్నారు.

ఉరుకుంద ఇఒగా రామాంజనేయులు

ప్రజాశక్తి - కౌతాళం

ఇఒను కలిసిన పాలక మండలి ఛైర్మన్

శ్రీనరసింహ ఉరుకుంద ఈరన్న స్వామి దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా రామాంజనేయులు బాధ్యతలు చేపట్టారు. సోమవారం బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయన మాట్లాడారు. మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి, పాలకమండలి ఛైర్మన్ నాగరాజు గౌడ్, పాలక మండలి సభ్యులు, ఆలయ అధికారుల సహకారంతో అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తామన్నారు. స్వామివారి దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ కలుగకుండా అన్ని సౌకర్యాలూ కల్పిస్తామని తెలిపారు. అనంతరం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రామాంజనేయులును దేవాలయ పాలక మండలి ఛైర్మన్ నాగరాజ్ గౌడ్ శాలువాతో సన్మానించారు.

యువత భరోసాకే 'యువ గళం' : టిడిపి

ప్రజాశక్తి - ఆస్పరి

సంఘీభావం తెలుపుతున్న నాయకులు

యువతకు భరోసా కల్పించడానికే టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర చేపట్టారని టిడిపి నాయకులు తెలిపారు. యువగళం పాదయాత్ర 3 వేల కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆస్పరిలోని గాంధీ విగ్రహం వద్ద టిడిపి ఆలూరు ఇన్‌ఛార్జీ కోట్ల సుజాతమ్మ ఆదేశాల మేరకు టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి ముత్యాల రెడ్డి, మండల మాజీ కన్వీనర్ తిమ్మన్న, ఎంపిటిసి రహీంతుల్లా ఆధ్వర్యంలో సోమవారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. యువత, కర్షకులు, రైతులు, బడుగు, బలహీన వర్గాల సమస్యలు తెలుసుకోవడానికి నారా లోకేష్ యువగళం పాదయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. చీకటి జిఒ 1 తెచ్చి పాదయాత్రను అడ్డుకోవాలని వైసిపి ప్రభుత్వం ప్రయత్నించిందని విమర్శించారు. ఇలాంటి జిఒలు ఎన్ని తెచ్చినా చంద్రబాబు రోడ్ షోలకు, పాదయాత్రకు వచ్చే జన ప్రభంజనాన్ని ఆపలేరని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో సైకో జగన్‌ను ప్రజలు బంగాళాఖాతంలో కలపడం ఖాయమని, సైకిల్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. నాయకులు రామాంజినేయులు, నాయకులు సతీష్, నారాయణ, నాగన్న, శ్రీనివాసులు, తెలుగు యువత నాయకులు యుగంధర్, సుధాకర్, మారేష్, తిక్కన్న, హంపయ్య, మహానంది, నారాయణ పాల్గొన్నారు.

జాతీయ కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయండి

- వ్యకాస జిల్లా అధ్యక్షులు వీరశేఖర్

ప్రజాశక్తి- దేవనకొండ

ఈనెల 15, 16, 17న కర్నూలు నగరంలో జరిగే అఖిలభారత కిసాన్ సభ జాతీయ కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని వ్యకాస జిల్లా అధ్యక్షులు బి.వీరశేఖర్, రైతుసంఘం మండల కార్యదర్శి సూరి, సిఐటియు మండల కార్యదర్శి అశోక్, సీనియర్ నాయకులు నాగేష్ కోరారు. సోమవారం దేవనకొండలోని హమాలీ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన నల్ల చట్టాలకు వ్యతిరేకంగా, కార్పొరేట్ వ్యవసాయానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేపట్టినట్లు తెలిపారు. దేశంలోని పాలకులు పరిశ్రమలనే కాకుండా వ్యవసాయాన్ని కూడా అదానీ, అంబానీకి అప్పజెప్పేందుకు చేస్తున్న కుట్రలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎఐకెఎస్ భవిష్యత్తు ఉద్యమాలకు నాందిగా కర్నూలు నగరంలో జరగబోయే కౌన్సిల్ సమావేశాలు వేదిక కాబోతున్నాయన్నారు. ఈ సమావేశాలను మండల రైతులు జయప్రదం చేయాలని కోరారు. ప్రజాసంఘాల నాయకులు నాగరాజు, రాయుడు, రాముడు, మహేంద్ర, మహేష్, రంగస్వామి పాల్గొన్నారు.

గోడపత్రికలు విడుదల చేస్తున్న వ్యకాస నాయకులు

అటెండర్‌ను దుర్భాషలాడిన ఆర్ఐ

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్న ప్రకాష్‌పై, ఆర్ఐ జయరాం రెడ్డి దుర్భాషలాడిన సంఘటన సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో చోటు చేసుకుంది. సోమవారం సాయంత్రం తహశీల్దార్ కార్యాలయం నుంచి ఆర్ఐ బయటకు వస్తుండగా అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్న ప్రకాష్ తనకు 'సెల్యూట్' చెప్పలేదని దుర్భాషలాడారు. గతంలో మూడు నెలల క్రితం తన ఛాంబర్‌లో ఉన్న బాటిల్‌తో ఓ తలారి నీరు తాగడంతో తలారిపై దుర్భాషలాడి, ఓ రోజు విధుల నుంచి బహిష్కరించినట్లు తెలిసింది. ఆర్ఐ చెప్పిన పని చేయనందున దుర్భాషలాడుతూ కిందిస్థాయి ఉద్యోగులను మనోవేదనకు గురి చేస్తూ ఇబ్బందులు పెడుతుంటారని కార్యాలయ సిబ్బంది తెలిపారు. ఆర్ఐ జయరాంరెడ్డి కిందిస్థాయి ఉద్యోగులను టార్గెట్ చేస్తూ, వారిని మనోవేదనకు గురి చేస్తుంటారని చెప్పారు. కార్యాలయంలో ఆర్ఐ అయినప్పటికీ మొత్తం తహశీల్దార్ స్థాయి వరకు ఈయన చెప్పిందే వేదం, ఈయన చేసిందే న్యాయం అన్న రీతిలో ఈయన వ్యవహార శైలి ఉంటుందని పేర్కొంటున్నారు. పట్టాల మార్పిడి, ఖాళీ స్థలాలకు పట్టాలు పుట్టించడంలో ఆర్ఐ దిట్టని, ఈయన ఒక సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిగా ఎమ్మెల్యేకు సమీప బంధువుగా చెప్పుకుంటూ, ఒక ఉద్యోగ సంఘానికి అధ్యక్షులుగా కొనసాగుతూ ఆయన పనితీరు ఉంటుందని వివిధ గ్రామాల ప్రజలు చెబుతున్నారు. ఈయనకు డబ్బులిస్తే ఏ పనైనా చెక్కబట్టేస్తారని, ఎమ్మెల్యేకు దగ్గరుండి మరీ ఉచిత సలహాలు, సూచనలు ఇస్తుంటారని కొందరు రాజకీయ పార్టీల నాయకులు పేర్కొంటున్నారు. ఉన్నతాధికారులు స్పందించి ఈ ఉద్యోగిని వెంటనే బదిలీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

వాగ్వాదానికి అటెండర్, ఆర్ఐ

అదుపుతప్పిన ద్విచక్ర వాహనం

- స్పృహ కోల్పోయిన వారిని ఆటోలో ఆస్పత్రికి తరలించిన జడ్‌పిటిసి విరుపాక్షి

ప్రజాశక్తి - చిప్పగిరి

గుంతకల్లు నుంచి ఆలూరుకు వెళ్తున్న ద్విచక్ర వాహనం సోమవారం చిప్పగిరి విద్యుత్ కార్యాలయం దగ్గర అదుపుతప్పి రోడ్డు సైడ్ గుంతలో పడిపోయారు. ద్విచక్ర వాహనం నడుపుతున్న వ్యక్తితో పాటు ఒక మహిళ కూడా వెనుక కూర్చున్నారు. గుంతలో పడిపోయిన వెంటనే వారు భయభ్రాంతులకు గురై స్పృహ కోల్పోయారు. ఆ సమయంలో గుంతకల్లు నుంచి చిప్పగిరికి వస్తున్న జడ్‌పిటిసి విరుపాక్షి గమనించి అంబులెన్స్ ఆలస్యం అవుతుందని తెలుసుకుని వెంటనే అక్కడ ఉన్న ఆటోను పిలిపించి క్షతగాత్రులను ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడున్న వారంతా వెంటనే స్పందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

వివరాలు తెలుసుకుంటున్న జడ్‌పిటిసి విరుపాక్షి

ఘనంగా అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం

- ట్యాబ్‌లు పంపిణీ చేసిన అధికారులు

- ప్లేట్లు అందజేసిన చేసిన వ్యాపారి ప్రసాద్ శెట్టి

ప్రజాశక్తి - గోనెగండ్ల

గోనెగండ్ల వికలాంగుల కేంద్రం భవిత పాఠశాలలో ఉపాధ్యాయులు అనురాధ, నారాయణమ్మ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సోమవారం నిర్వహించారు. ఎంఇఒలు రామాంజినేయులు, నీలకంఠ, గోనెగండ్ల ఎస్ఐ తిమ్మారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వికలాంగులు నేడు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, వారికి ఉన్న అంగ వైకల్యం అడ్డు కాదని నిరూపించేలా క్రీడల్లో, ఉన్నత ఉద్యోగాల్లో తమ ప్రతిభను చాటుతున్నారని గుర్తుచేశారు. వికలాంగుల ఎదుగుదలలో తల్లిదండ్రుల పాత్ర చాలా ముఖ్యమైందని తెలిపారు. అధైర్య పడకుండా ఏ రంగంలోనైతే వారు ప్రతిభ కనబరుస్తున్నారో ఆ రంగాల వైపు అవకాశం కల్పించేలా పెంచినప్పుడే వారి స్వశక్తితో ధైర్యంగా జీవిస్తారని చెప్పారు. అనంతరం ప్రభుత్వం అందించిన ట్యాబ్‌లను పంపిణీ చేశారు. వ్యాపారి ప్రసాద్ శెట్టి ఉచితంగా అందించిన 30 ప్లేట్లను విద్యార్థులకు అందజేశారు. గానిగ బాషా, మాలిక్ పాల్గొన్నారు.

ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న అధికారులు

రాష్ట్రస్థాయి పోటీలకు సెయింట్ జోసెఫ్ విద్యార్థి

ప్రజాశక్తి - ఆదోని

నంద్యాలలో ఈనెల 12, 14న జరిగే రాష్ట్రస్థాయి ఎస్‌జిఎఫ్ అండర్-14 క్రికెట్ పోటీలకు సెయింట్ జోసెఫ్ హై స్కూల్ విద్యార్థి అబ్దుల్ రహెమాన్ ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు సృజన తెలిపారు. సోమవారం ఆదోనిలోని పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆమె మాట్లాడారు. జిల్లాస్థాయి క్రికెట్ ఎంపిక పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర జట్టుకు ఎంపిక కావడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థిని, తర్ఫీదు ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు నరసన్నను అభినందించారు.

మహారాజ శ్రీ కర్నూలు మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

ఓ.యస్.నెం.89/2022

శ్రీమతి యస్.నాగేశ్వరమ్మ మరియు ఒకరు. ...వాదులు

-వర్సెస్-

ఇ.వి.సుబ్బారెడ్డి. ...ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్సు

ఇ.వి.సుబ్బారెడ్డి తండ్రి వి.సుబ్బారెడ్డి,
హిందు,వయస్సు 63 సంవత్సరాలు,
ఇంటి.నెం.87-19-1, శ్రీలక్ష్మినగర్,
బి.క్యాంపు, కర్నూలు.

పై నెంబరు దావాలో వాదులు, ప్రతివాది అయిన మీపైన దావాలో తెలిపిన దావా షెడ్యూలు ఆస్థిపైన డిక్లరేషన్ కోరుతూ దావాదాఖలు చేసినారు. ఇందులో ప్రతివాది అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 28-12-2023 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు అడ్వకేటు ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా :28-12-2023

యం.డి.వి.జోగయ్యశర్మ,
అర్జీదారు పరం అడ్వకేటు,
కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

ఐ.ఎ.నెం.21/2022 ఇన్ ఓ.యస్.నెం.89/2022

శ్రీమతి యస్.నాగేశ్వరమ్మ మరియు ఒకరు ...అర్జీదారులు/వాదులు

-వర్సెస్-

ఇ.వి.సుబ్బారెడ్డి. ...రెస్పాండెంటు/ప్రతివాది

రెస్పాండెంటుకు నోటీసులు

ఇ.వి.సుబ్బారెడ్డి తండ్రి వి.సుబ్బారెడ్డి,
హిందు,వయస్సు 63 సంవత్సరాలు,
ఇంటి.నెం.87-19-1, శ్రీలక్ష్మినగర్,
బి.క్యాంపు, కర్నూలు.

పై నెంబరు దావాలో అర్జీదారులు/వాదులు, రెస్పాండెంటు/ ప్రతివాది అయిన మీపైన దావాలో తెలిపిన దావా షెడ్యూలు ఆస్థిపైన డిక్లరేషన్ కోరుతూ అర్జీదాఖలు చేసినారు. ఇందులో రెస్పాండెంటు/ప్రతివాది అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 28-12-2023 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు అడ్వకేటు ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా :28-12-2023

యం.డి.వి. జోగయ్యశర్మ,
అర్జీదారు పరం అడ్వకేటు,
కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

ఐ.ఎ.నెం.22/2022 ఇన్ ఓ.యస్.నెం.89/2022

శ్రీమతి యస్.నాగేశ్వరమ్మ మరియు ఒకరు ...అర్జీదారులు/వాదులు

-వర్సెస్-

ఇ.వి.సుబ్బారెడ్డి. ...రెస్పాండెంటు/ప్రతివాది

రెస్పాండెంటుకు నోటీసులు

ఇ.వి.సుబ్బారెడ్డి తండ్రి వి.సుబ్బారెడ్డి,
హిందు,వయస్సు 63 సంవత్సరాలు,
ఇంటి.నెం.87-19-1, శ్రీలక్ష్మినగర్,
బి.క్యాంపు, కర్నూలు.

పై నెంబరు దావాలో అర్జీదారులు/వాదులు, రెస్పాండెంటు/ ప్రతివాది అయిన మీపైన దావాలో తెలిపిన దావా షెడ్యూలు ఆస్థిపైన డిక్లరేషన్ కోరుతూ అర్జీదాఖలు చేసినారు. ఇందులో రెస్పాండెంటు/ప్రతివాది అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 28-12-2023 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు అడ్వకేటు ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా :28-12-2023

యం.డి.వి. జోగయ్యశర్మ,
అర్జీదారు పరం అడ్వకేటు,
కర్నూలు.

అవినీతి రహిత పాలనే ధ్యేయం

- మున్సిపల్ ఛైర్మన్ శాంత

ప్రజాశక్తి - ఆదోని

సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో వేస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అవినీతి రహిత పాలన అందిస్తున్నారని మున్సిపల్ ఛైర్మన్ బోయ శాంత, మున్సిపల్ వైస్ ఛైర్మన్ నరసింహులు, వైసిపి పట్టణ అధ్యక్షులు దేవా, స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ రేణుక తెలిపారు. సోమవారం ఆదోనిలోని 30, 31వ వార్డుల్లో 'ఎపికి జగనే ఎందుకు కావాలి' నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డిని ఒంటరిగా ఎదుర్కోలేక జనసేనతో పొత్తులు పెట్టకొని ఆచరణ యోగ్యంకాని వాగ్దానాలతో 2024లో పోటీ చేయాలనుకునే టిడిపిని ప్రజలు నమ్మవద్దని తెలిపారు. రాష్ట్రంతో పాటు ఆదోని మరింత అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని, ఎమ్మెల్యే వై.సాయి ప్రసాద్ రెడ్డిని గెలిపించాలని కోరారు. వార్డు ఇన్‌ఛార్జీ బిటి.లక్ష్మన్న, వికె.జైపాల్, కౌన్సిలర్ పద్మ, రామాంజి, భవాని, బిటి.వెంకటేశులు, టౌన్ సెక్రటరీ ఫర్హత్ భాను, శంకర్, రంగన్న, రాజు, దస్తగిరి, రాజు నాయక్ ఉన్నారు.

ఆదోనిలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు

మంత్రాలయం : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వైసిపి మండల అధ్యక్షులు జి.భీమిరెడ్డి కోరారు. ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని చెట్నేహళ్లి గ్రామంలో 'ఎపికి జగనే ఎందుకు కావాలి' నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో లబ్ధిదారులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా అందించిన సంక్షేమ పథకాలకు సంబంధించిన బోర్డును ఆవిష్కరించారు. అనంతరం వాలంటీర్లకు కిట్లు పంపిణీ చేసి, వైసిపి జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామానికి రూ.21,67,96,111 లబ్ధి చేకూరుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం పలువురు గ్రామ నాయకులు ఆయనకు పూలమాలలు వేసి శాలువాతో సన్మానించారు. సర్పంచ్ అంజిని, ఎంపిటిసి రామాంజనేయులు పాల్గొన్నారు.

మంత్రాలయంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు

మెరుగైన సేవలే లక్ష్యం

- డాక్టర్ పద్మకుమార్

ప్రజాశక్తి - ఆదోని

రోగులకు మెరుగైన సేవలందించడం లక్ష్యమని ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ పద్మకుమార్ తెలిపారు. సోమవారం ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. ప్రతి నెలా వంద వరకు కంటి ఆపరేషన్లు చేస్తున్నామని తెలిపారు. ఆదోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో అన్ని సౌకర్యాలూ ఉన్నాయని చెప్పారు. సర్వేంద్రియాల్లో కళ్లు అతి ముఖ్యమైనవని తెలిపారు. అలాంటి కళ్ల పట్ల నిర్లక్ష్యం చేయకుండా రెగ్యులర్ చెకప్ చేయించుకోవాలని సూచించారు. 40 నుంచి 45 ఏళ్లలోపు వారు గ్లాకోమా పరీక్షలు చేయించుకోవా లని తెలిపారు. స్కూలు పిల్లలు ఏడాదికి ఒకసారి కంటి పరీక్షలు చేయించుకోవడం మంచిదని సూచించారు. కంటిలో అత్యంత ప్రధానమైన రెటీనా ఆరోగ్యంగా ఉందా లేదా అని పరీక్ష ద్వారా తెలుసుకోవడం అతి ముఖ్యమన్నారు. స్కూలు పిల్లలు గంటపాటు ఆటలు ఆడటం ఆరోగ్యానికి మంచిదన్నారు. సెల్ ఫోన్లు, టివిలు ఎక్కువ సమయం వరకు చూడరాదన్నారు. షుగర్, బిపి ఉన్నవారు కూడా కంటి పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. తన ఉత్తమ సేవలను గుర్తించిన ప్రభుత్వం ఉత్తమ డాక్టర్ అవార్డుతో సత్కరించడం గర్వంగా ఉందన్నారు.

ఈరన్న స్వామి దేవాలయానికి విరాళాలు

ప్రజాశక్తి - కౌతాళం

శ్రీనరసింహ ఉరుకుంద ఈరన్న స్వామి దేవస్థానానికి భక్తులు విరాళాలు అందజేశారని దేవాలయ సూపరింటెండెంట్ మల్లికార్జున తెలిపారు. సోమవారం కర్నూలు జిల్లా పెంచికలపాడు (గూడూరు) గ్రామానికి చెందిన కమ్మరి రాధమ్మ, కమ్మరి రాఘవయ్య చారి, కుటుంబ సభ్యులు రాజగోపుర నిర్మాణానికి రూ.1,01,116, శాశ్వత అన్నదాన పథకానికి రూ.50,116, గో సంరక్షణకు రూ.50,116 విరాళంగా చెల్లించినట్లు తెలిపారు. అలాగే కర్ణాటకలోని బళ్లారి పట్టణానికి చెందిన వీరేష్ బాబు, కుటుంబ సభ్యుల పేరున ఆలయ జర్ణోద్ధరణకు రూ.80 వేలు విరాళంగా అందజేశారు. దాతలకు దేవస్థాన అధికారులు శ్రీస్వామి దర్శనం, స్వామివారి శేష వస్త్రం, లడ్డూ ప్రసాదాలు అందించి, బాండు పేపర్, పూలమాలతో సన్మానించారు. సూపరింటెండెంట్ జె.మల్లికార్జున పాల్గొన్నారు.

జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం

- వైసిపి సీనియర్ నాయకులు జగన్మోహన్ రెడ్డి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం సాధ్యమని వైసిపి నియోజకవర్గ సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక 17వ వార్డులో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను, వాటి ద్వారా పొందిన లబ్ధిని వివరించారు. ప్రజా సమస్యలు తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జగనన్న ప్రభుత్వంలో వార్డు సచివాలయ వ్యవస్థ, వలంటీర్ల ద్వారా అర్హుల ఇంటికే వెళ్లి సంక్షేమ పథకాల మంజూరు నుంచి పంపిణీ వరకు పారదర్శకంగా జరుగుతోందని తెలిపారు. ఎక్కడా దళారి వ్యవస్థ లేకుండా నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు సంక్షేమ పథకాలను అందిస్తున్నట్లు చెప్పారు. ఇలాంటి ప్రభుత్వానికి మద్దతు ఇచ్చి వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా మళ్లీ జగన్మోహన్ రెడ్డినే గెలిపించాలని కోరారు.

ఎమ్మిగనూరులో మాట్లాడుతున్న జగన్మోహన్ రెడ్డి

మంత్రాలయం : అర్హతే ప్రామాణికంగా అర్హులైన పేదలకు ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు అందించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని వైసిపి మండల అధ్యక్షులు జి.భీమిరెడ్డి, ఇన్‌ఛార్జీ విశ్వనాథ్ రెడ్డి తెలిపారు. సోమవారం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు స్థానిక రాఘవేంద్ర నగర్ కాలనీలో సర్పంచి తెల్లబండ్ల భీమయ్య ఆధ్వర్యంలో 'గడపగడపకు మన ప్రభుత్వం' చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలు తీరును లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం లబ్ధిదారులకు బుక్ లెట్ అందజేశారు. ఇళ్ల స్థలం మంజూరైనా తమకు రాలేదని ప్రజలు నాయకులకు వివరించారు. త్వరలోనే స్థల సేకరణ పూర్తి కాగానే ఇళ్ల స్థలాల కేటాయింపు చేపడతామని తెలిపారు. రాఘవేంద్రనగర్‌లో గతంలో రోడ్లు ఎలా ఉండేవి, ఇప్పుడు ఎలా ఉన్నాయో చెప్పాలని ప్రజలను కోరారు. ఇంకా పలు కాలనీల్లో సిసి రోడ్లు వేయాల్సి ఉందని, త్వరలోనే వేయిస్తామని హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. వ్యవసాయ సలహా మండలి సభ్యులు మల్లికార్జున, వైస్ ఎంపిపి పులికుక్క రాఘవేంద్ర, సచివాలయ కో కన్వీనర్ రాఘవేంద్ర ఆచారి, ఉప సర్పంచి హోటల్ పరమేష్, ఎంపిటిసి వెంకటేష్ శెట్టి పాల్గొన్నారు.

మంత్రాలయంలో పథకాలను వివరిస్తున్న నాయకులు

రాజకీయంగా శాసించే స్థాయికి ఎదగాలి

- మాలమహానాడు రాయలసీమ అధ్యక్షులు రంగయ్య

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

రాజకీయంగా శాసించే స్థాయికి యువత ఎదగాలని మాల మహానాడు రాయలసీమ అధ్యక్షులు రంగయ్య తెలిపారు. సోమవారం 'గడపగడపకు బహుజనవాదం' పర్యటన జిల్లాలోని పశ్చిమ ప్రాంతాల్లో నిర్వహించారు. కోసిగి మండలం జంపాపురం గ్రామాన్ని సందర్శించి, దళిత వాడల్లో పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఓటు అనే ఆయుధంతో రాజకీయ పార్టీల నడ్డి విరచాలని తెలిపారు. రాబోయే ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని చెప్పారు. ఓటును నోటుకు అమ్ముకోవద్దని, భవిష్యత్తును మార్చే తూటా అని గమనించుకోవాలని తెలిపారు. యువత చెడు అలవాట్లకు బానిస కావద్దని సూచించారు. దేశ రాజకీయం శాసించే స్థాయికి యువత ఎదగాలని తెలిపారు. నేడు అనుభవిస్తున్న పదవులు అంబేద్కర్ పెట్టిన భిక్ష అని నాయకులు మర్చిపోతున్నారని, ఆ విషయం మనమే గుర్తు చేద్దామని తెలిపారు. ఎన్నికల నాటికి అందరూ సిద్ధంగా ఉండాలని చెప్పారు. జిల్లా అధ్యక్షులు మల్లేష్, యువదళం జిల్లా నాయకులు రాముడు, బలరాం, గ్రామస్తులు లక్ష్మణ, బసప్ప, శ్రీధర్, అంజి, సీనియర్ నాయకులు డి.బెళగల్ నరసింహులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పర్యటిస్తున్న రంగయ్య

ఎస్‌టియు జిల్లా కమిటీలో ఆదోని నాయకులకు చోటు

ప్రజాశక్తి - ఆదోని

ఎస్‌టియు జిల్లా కమిటీలో ఆదోని పట్టణ నాయకులకు చోటు దక్కడం హర్షనీయమని పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.రవి, ఎస్.భీమరాజు తెలిపారు. సోమవారం ఆదోనిలోని ఎస్‌టియు కార్యాలయంలో వారు మాట్లాడారు. రాష్ట్ర కౌన్సిలర్లు సి.నాగరాజు, లోక్య నాయక్, జి.వీరచంద్ర యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులుగా వి.రమేష్ నాయుడు, జిల్లా కార్యదర్శిగా ఎంబి.కల్యాణి ఎన్నికయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికైన నాయకులు మాట్లాడారు. రాష్ట్ర ఉపాధ్యాయ, ఉద్యోగ పెన్షనర్స్ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, సమస్యలు పరిష్కరించకుంటే రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెబుతామని హెచ్చరించారు. అనంతపురం జిల్లా ఉపాధ్యాయులు మల్లేష్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఎన్నికల ముందు సిపిఎస్‌ను రద్దు చేసి ఒపిఎస్‌ను అమలు చేస్తామని, మెరుగైన పిఆర్‌సి, సకాలంలో డిఎలు చెల్లిస్తామని జగన్మోహన్‌రెడ్డి హామీలు ఇచ్చారని తెలిపారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలు అమలు చేయాలని, లేకపోతే వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్‌గా నాగేంద్రప్ప

ఆస్పరి : ఎస్‌టియు జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్‌గా నాగేంద్రప్పను ఎన్నుకోవడం పట్ల ఎస్‌టియు మండల శాఖ అభినందనలు తెలియజేసింది. సోమవారం నాగేంద్రప్ప మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తామని, సిపిఎస్‌ను రద్దు చేసి ఒపిఎస్‌ను అమలు చేస్తామని వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు హామీఇచ్చిందని తెలిపారు. అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ఉపాధ్యాయుల సమస్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు.

దళిత శ్మశానికి స్థలం కేటాయించాలి

- తహశీల్దార్‌కు కెవిపిఎస్ వినతి

ప్రజాశక్తి - ఆదోనిరూరల్

ఆదోని మండలం సంతేకుడ్లూరు గ్రామంలోని దళితుల శ్మశానికి రెండెకరాల స్థలం కేటాయించాలని కెవిపిఎస్ మండల ప్రధాన కార్యదర్శి తిక్కప్ప, గ్రామ కార్యదర్శి సిద్ధప్ప డిమాండ్ చేశారు. సోమవారం ఆదోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ వెంకట లక్ష్మికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గ్రామానికి రెగ్యులర్ విఆర్‌ఒను నియమించాలని కోరారు. గ్రామ కమిటీ సభ్యులు రాము, నాగరాజు, ఈరన్న, మహారాజు, ఆటో ఈరన్న, చంద్ర, సిద్ధ పాల్గొన్నారు.

ప్రత్యేక ఎన్నికల బూత్ ఏర్పాటు చేయాలి : కెవిపిఎస్

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని మండలం సంతేకుడ్లూరు గ్రామంలోని దళిత కాలనీకి ప్రత్యేకంగా ఎన్నికల బూత్‌ను ఏర్పాటు చేయాలని కెవిపిఎస్ మండల ప్రధాన కార్యదర్శి తిక్కప్ప, గ్రామ కార్యదర్శి సిద్ధప్ప డిమాండ్ చేశారు. సోమవారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన స్పందనలో సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. 600 నుంచి 800 ఓట్లు ఉన్న దళిత కాలనీవాసులు దూర ప్రాంతానికి వెళ్లి ఇబ్బంది పడకుండా ఎస్సీ కాలనీలోని పాఠశాలలో మౌలిక వసతులతో కూడిన ప్రత్యేకంగా ఎన్నికల బూత్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. దళిత కాలనీకి రెండెకరాల శ్మశాన స్థలం కేటాయించాలన్నారు. కెవిపిఎస్ గ్రామ కమిటీ సభ్యులు రాము, ఈరన్న, నాగరాజు, మహారాజు, ఆటో ఈరన్న, చంద్ర, సిద్ధ పాల్గొన్నారు.

13న మిర్చి మార్కెట్ ప్రారంభం

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఈనెల 13న మిర్చి మార్కెట్ ప్రారంభమవుతుందని మార్కెట్ యార్డు ఛైర్మన్ మజర్ అహ్మద్, మార్కెట్ యార్డు సెక్రటరీ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. సోమవారం కమీషన్ ఏజెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రకాంత్ రెడ్డి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మార్కెట్ యార్డులో పత్తి టిఎంసి వెనుక భాగంలో ఉన్న గోదాం వద్ద ఉదయం 10 గంటలకు మార్కెట్‌ను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి, సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, మార్కెట్ యార్డు ఛైర్మన్, వైస్ ఛైర్మన్, కార్యవర్గ సభ్యులు పాల్గొంటారని తెలిపారు. దూర ప్రాంతాలకు వెళ్లకుండా స్థానిక మార్కెట్ యార్డులో క్రయవిక్రయాలు జరుపుకునేందుకు రైతులకు అన్ని సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మహారాజ శ్రీ కర్నూలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

ఓ.యస్.నెం.556/2021

ఆంధ్రప్రగతి ప్రగతి గ్రామీణ బ్యాంకు
క్రిష్ణనగర్ బ్రాంచి, కర్నూలు,
రెప్రజెంటెడ్ బై ఇట్స్ మెనేజరు. ...వాది

-వర్సెస్-

రసూల్‌ఖాన్ మరియు ఒకరు. ...ప్రతివాదులు

మొదటి ప్రతివాదికి దావా సమన్సు

రసూల్‌ఖాన్ తండ్రి పి.హబీబ్‌ఖాన్,
ఇంటి.నెం.2-7, పంచాయితి ఆఫీస్ ఎదురుగా,
బి.తాండ్రపాడు గ్రామం, కర్నూలు మండలం,
కర్నూలు జిల్లా.

పై నెంబరు దావాలో వాది, ప్రతివాది నుండి దావా మొత్తం రూ.1,88,512/- లు ఇందుపైన వడ్డీ,కోర్టు ఖర్చులు రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసినారు. ఇందులో మొదటి ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి పలుమార్లు సమన్లు పంపినను మీకు చేరనందున కోర్టువారు ఈ పత్రిక ద్వారా సమన్లు తెలుపమని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున మొదటి ప్రతివాది అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 27-12-2023 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న పై కోర్టులో హాజరై తెలుపు కొనగలరు. లేని యెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 27-12-2023

బి.అమరనాథ్,
వాది పరం న్యాయవాది, కర్నూలు.

పని ఎక్కువ.. ఫలితం తక్కువ..

- ఆశాలతో వెట్టి చాకిరీ
- ప్రభుత్వ గుర్తింపునకు నోచని ఆశా వర్కర్లు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడంలో ఆశా వర్కర్లు కీలకం. ఎవరికి ఎలాంటి అనారోగ్యం సమస్య వచ్చినా ముందుగా ఇళ్ల వద్దకు వెళ్లేది ఆశాలే. అలాంటి ఆశాలను ప్రభుత్వం విస్మరిస్తోంది. అనేక సంవత్సరాలుగా పని చేస్తున్న ఆశా వర్కర్లకు గుర్తింపు దక్కడం లేదు. నిస్వార్థంతో ఆరోగ్య సేవలు చేస్తున్న ఆశాలపై ప్రభుత్వం సీత కన్ను ప్రదర్శిస్తుంది. ఇన్నేళ్లుగా పని చేస్తున్న వీరికి పని భారం ఎక్కువ.. ఫలితం మాత్రం చాలా తక్కువ. ఏళ్లు తరబడి పని చేస్తున్న వీరి జీవితాల్లో ఎదుగు బొదుగు లేదు చేసేది వెట్టి చాకిరి. వేతనాలు మాత్రం నామమాత్రమే..

నంద్యాల జిల్లా వ్యాప్తంగా 54 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 16 పట్టణ ఆరోగ్య కేంద్రాలు, 11 క్లస్టర్ ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. వాటి పరిధిలో 1,635 మంది ఆశా వర్కర్లు పని చేస్తున్నారు. స్కీమ్ వర్కర్లుగా ఉంటూ అనేక ఏళ్ల నుండి వైద్య సేవల్లో పని చేస్తూ అన్ని కార్యక్రమాల్లో ప్రభుత్వానికి, ప్రజలకు ఎనలేని సేవలు అందిస్తున్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఆశాలకు ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటీ నెరవేర్చలేదు. నాలుగున్నర ఏళ్ల నుండి ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఆశా వర్కర్లు ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నా చెవిటి వాని ముందు శంఖం ఊదినట్లుగా అన్న చందంగా మారింది. అన్ని సమయాల్లో ఆరోగ్య సేవల్లో ఉంటున్న ఆశా వర్కర్లను ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తించకపోగా కనీసం వీరి సేవలను గుర్తించడం లేదు. ఆశాలపై రోజు రోజుకు పని భారం పెరుగుతూనే ఉంది.. ఆశా వర్కర్స్‌ని రోజూ విలేజ్ క్లీనిక్, సచివాలయాలలో ఉదయం 9 నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉండాలని, ఓపీ వర్క్, క్లినిక్‌లు క్లీన్ చేయటం, చివరకు అటెండర్, స్వీపర్ పనులను కూడా అధికారులు చేయిస్తున్నారు. ఉదయం, సాయంత్రం రెండు సార్లు రిజిస్టర్‌లో సంతకాలు చేయాలని నిబంధన పెట్టడంతో ఆశాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రికార్డ్‌లను మెడికల్ ఆఫీసర్లు కొనాల్సి ఉండగా వాటిని కూడా ఆశాలు సొంత డబ్బు పెట్టి కొనాల్సి వస్తుంది. ఆశాలకు కనీసం సెలవులు లేకపోవడంతో అనారోగ్యాల పాలవుతున్నారు. అయినప్పటికీ పని చేస్తున్న ఆశాలపైన రాజకీయ పెత్తనం రోజు రోజుకు పెరిగిపోతుంది. ఆశాలకు సంక్షేమ పథకాలు అమలులో చేయడంలో ప్రభుత్వం చిన్న చూపు చూస్తుంది. విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు, అనారోగ్యంతో చాలా మంది ఆశా వర్కర్లు అర్ధాంతరంగా చనిపోతున్నా ప్రభుత్వం వారి గురించి పట్టించుకోవడం లేదు. కనీసం వీరికి గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించకపోవడం విచారకరం. అనేక ఏళ్లుగా గిరిజన ప్రాంతాల్లో కమ్యూనిటీ హెల్త్ వర్కర్‌లుగా పని చేస్తున్న వారికి ఎలాంటి గుర్తింపు దక్కడం లేదు. ప్రభుత్వంలో పని చేసే ఉద్యోగులకు మాత్రం అన్ని సౌకర్యాలు వర్తిస్తాయి కానీ స్కీమ్ వర్కర్లకు బెనిఫిట్స్, సెలవులు, ప్రభుత్వ పథకాలు వర్తించడం లేదు. ఈ నేపథ్యంలోనే ఆశా వర్కర్లు తమ న్యాయమైన డిమాండ్లు సాధించుకునేందుకు ఈ నెల 14, 15వ తేదీల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టేందుక సిద్ధమవుతున్నారు.

ఆశాల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలి

స్కీమ్ వర్కర్లుగా పని చేస్తున్న ఆశ వర్కర్ల సమస్యలను ప్రభుత్వం తక్షణమే స్పందించి పరిష్కరించాలి. కనీస వేతనం అమలు చేయాలి. వెట్టి చాకిరి నుండి విముక్తి కల్పించాలి. సంబంధంలేని పనులను చేయించరాదు. రాజకీయ వేధింపులను అరికట్టాలి.

రమణకుమారి, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి.

ఆశాలకు వెట్టి చాకిరి నుండి విముక్తి కల్పించాలి

ఆశా కార్యకర్తలకు పని భారాన్ని తగ్గించాలి. వైసిపి ప్రభుత్వం ఆశాలతో రికార్డు వర్క్, ఆన్‌లైన్ వర్క్‌లు చేయిస్తున్నారు. ఏదో ఒకటి మాత్రమే చేయించాలి. ప్రభుత్వ సెలవులు, మెటర్నిటీ లీవ్‌లు ఇవ్వాలి. గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం, రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం కల్పించాలి. నాణ్యమైన సెల్, 5జి సిమ్, సంవత్సరానికి నాలుగు జతల యూనిఫామ్ ఇవ్వాలి. ఆశ వర్కర్ మరణిస్తే వారి ఇంటిలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి. రిటర్మెంట్ వయస్సు 62 ఏళ్లకు పెంచాలి. ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి. రాజకీయ జోక్యం లేకుండా చూడాలి.

ఏసురత్నం, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు.

మాట్లాడుతున్న అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు జి.షేభారాణి

అంగన్వాడీల సమ్మెతోనైనా

హామీలు అమలు చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి - డోన్

అంగన్వాడీల సమస్యలపై గత నాలుగున్నర సంవత్సరాల పాటు అనేక రూపాల్లో ఆందోళనలు చేసినా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని నేటి నుండి జరిగే నిరవధిక సమ్మెతో నైనా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయాలని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు జి. షేబారాణి, నాయకురాలు సులోచన, సిఐటియు జిల్లా కార్యదర్శి టి.శివరాం, మండల అధ్యక్షుడు పి.రామాంజనేయులు, ప్రజా నాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి కోయిలకొండ నాగరాజు డిమాండ్ చేశారు. సోమవారం డోన్ ఐసిడిఎస్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో నాయకులు మాట్లాడారు. గర్భవతులు, బాలింతలు, సున్నా నుండి ఆరేళ్లలోపు పిల్లలకు అంగన్వాడీ వర్కర్లు, మినీ వర్కర్లు,హెల్పర్లు అనేక సేవలు అందిస్తున్నా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనాలు కూడా చెల్లించడం లేదన్నారు. నిరంతరం నిత్యావసర సరుకుల ధరలు పెరిగినా వేతనాలు మాత్రం పెరగడం లేదన్నారు. తెలంగాణా కంటే రూ.1000 ఎక్కువ వేతనం ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి హామి నెరవేరలేదని, 2022లోనే సుప్రీంకోర్టు అంగన్వాడీలకి గ్రాట్యూటీ అమలు చెయ్యాలని తీర్పునిచ్చిందన్నారు. ఎపిలో గ్రాట్యుటీ అమలు చెయ్యటం లేదన్నారు. 46 ఏళ్ల నుండి పనిచేస్తున్న అంగన్వాడీలు కనీసం సర్వీసులో ఉండి చనిపోతే మట్టి ఖర్చులు కూడా ఇవ్వటం లేదని, ప్రభుత్వం అందరికీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కూడా అంగన్వాడీలకి వర్తించడం లేదన్నారు. అంగన్వాడీ సెంటర్ల నిర్వహణకు వివిధ రకాల యాప్లు తెచ్చారని, ఫోన్లు సక్రమంగా పని చెయ్యటం లేదని, ఏజెన్సీ,మారుమూల ప్రాంతాల్లో నెట్ సిగ్నల్ ఉండటం లేదని, దీని వలన అంగన్వాడీలు మానసిక వత్తిళ్లకు గురి అవుతున్నారన్నారు. ఈ పరిస్థితుల్లో అంగన్వాడీలు దశలవారీగా అనేక రకాలుగా ఆందోళనలు చేసినా అధికారులతో చర్చలు జరిపినా సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదన్నారు. ఈ నేపథ్యంలో డిమాండ్ల పరిష్కారం కోసం ఈనెల 12 నుండి సెంటర్లని మూసివేసి నిరవధికంగా సమ్మె చేయాలని అన్ని కార్మిక సంఘాలు నిర్ణయించాయన్నారు. సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వంతో తాడో పేడో తేల్చుకోవడానికి జరుగుతున్న నిరవధిక సమ్మెలో ప్రతి ఒక్క అంగన్వాడీ టీచర్, ఆయా పాల్గొని విజయం సాధించాలన్నారు. సుమలత, యశోద,మంజుల, లక్ష్మీస్వరి, సుభద్ర, విజయలక్ష్మి, శ్రీలత, సుభాషిని, కుళ్లాయమ్మ తదితర అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

14న కేంద్ర కరువు బృందం పర్యటన

- నష్టంపై సంపూర్ణ నివేదికలు సిద్ధం చేయాలి : కలెక్టర్

సోలార్ కరెంట్ లైన్ వల్ల పంట దెబ్బతిందని కలెక్టర్‌కు విన్నవిస్తున్న పాణ్యం మండలం మద్దూరు గ్రామ రైతు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జిల్లాలో ఈ నెల 14న కేంద్ర కరువు బృందం పర్యటించనుందని, ఈ నేపథ్యంలో జరిగిన నష్ట వివరాలపై సంపూర్ణ నివేదికలు సిద్ధం చేసి బృందానికి వివరించాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ స్పందన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జెసి టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్‌ఓ పుల్లయ్య ఇతర జిల్లాధికారులు జిల్లాలోని వివిధ నలమూలల నుండి వచ్చిన అర్జీదారుల నుండి విజ్ఞప్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై వెంటనే స్పందించి వేగవంత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. యువ ఓటర్ల నమోదుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో పాటు కాలేజీ, విద్యాసంస్థల్లో స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహించాలని ఆదేశించారు. మిషన్ జిఈఆర్ 100 శాతం సర్వేపై పూర్తిస్థాయి దృష్టి పెట్టి బడీఈడు పిల్లలందరూ పాఠశాలలోనే ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. నంద్యాల జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తోందని, ఈ మేరకు జిల్లా అధికారులందరికీ కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ మరింత ఉత్సాహంతో పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఇక నుండి ప్రతి సోమవారం రెండు డిపార్ట్మెంట్లు ప్రజలు అసంతృప్తి చెందిన అంశాలు, రీఓపెన్ అయిన కేసులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వాలని ఆదేశించారు. జగనన్నకు చెబుదాం-స్పందన ఈకేవైసీపై శాఖల వారీగా వారం వారం సమీక్ష నిర్వహిస్తామన్నారు. వేలిముద్రలు, ఐరిష్ పడని వారికి సంబంధిత ఎంపీడీవో, తహశీల్దార్ నుండి డేటా కలెక్ట్ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో 159 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఎల్ఏలోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

'వైఎస్ఆర్ లా నేస్తం'ను సద్వినియోగించుకోవాలి

- 98 మంది జూనియర్ న్యాయవాదులకు రూ.29.40 లక్షలు లబ్ధి
- కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

కొత్తగా న్యాయవాద వృత్తిలోకి ప్రవేశించి యువ న్యాయవాదులు వారి వృత్తిలో స్థిరపడే వరకు ప్రోత్సహిస్తూ 'వైఎస్సార్ లా నేస్తం' ద్వారా ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ పేర్కొన్నారు. సోమవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి వైఎస్సార్ లా నేస్తం ద్వారా రాష్ట్రంలోని అర్హులైన 2,807 మంది జూనియర్ న్యాయవాదులకు నెలకు రూ. 5 వేలు చొప్పున రెండవ విడత ఆర్థికసాయం జూలై 2023 నుండి డిసెంబరు 2023 ఆరు నెలలకు రూ.30 వేలు చొప్పున రూ.7.98 కోట్లు వారి ఖాతాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నగదున బటన్ నొక్కి జమ చేశారు. ఈ కారక్రమాన్ని స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్, మైనారిటీ సంక్షేమ ప్రభుత్వ సలహాదారు హబీబుల్లా, మార్కెఫెడ్ చైర్మన్ పిపి.నాగిరెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్, ఎపిఎస్‌పిడిసిఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, జూనియర్ అడ్వకేట్‌లు తదితరులు వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైయస్సార్ లా నేస్తం పథకంలో భాగంగా జిల్లాలో 98 మంది జూనియర్ న్యాయవాదులకు నెలకు రు. 5 వేల చొప్పున ఆరు నెలలకు రూ. 29.40 లక్షలు ఆర్థికసాయం వారి ఖాతాల్లో జమ చేశామని వివరించారు. ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయాన్ని యువ న్యాయ వాదులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో 18 మంది లాయర్లకు రూ.5.40 లక్షలు, బనగానపల్లెలో 18 మందికి రూ.5.40లక్షలు, డోన్‌లో 15 మందికి రూ.4.50 లక్షలు, నందికొట్కూరులో ఇద్దరికి రూ.60 వేలు, నంద్యాలలో 37 మందికి రూ.11.10 లక్షలు, పాణ్యంలో ఒకరికి రూ.30 వేలు, శ్రీశైలంలో 7 మందికి రూ.2.10 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం జమ చేసిందని తెలిపారు. అనంతరం లబ్ది పొందిన యువ లాయర్లకు రూ. 29.40 లక్షల విలువ గల మెగా చెక్కును ముఖ్య అతిథులు అందచేశారు.



యువ లాయర్లకు చెక్కు పంపిణీ చేస్తున్న జిల్లా కలెక్టర్, మార్క్ ఫెడ్ చైర్మన్, ఎమ్మెల్యే తదితరులు

క్రీడాకారుడిని అభినందిస్తున్న దృశ్యం

ఆలిండియా సాఫ్ట్ బాల్ పోటీలకు శాంతిరాం ఫార్మసీ విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి - పాణ్యం

మండలంలోని శాంతిరాం ఫార్మసీ కళాశాల విద్యార్థి యం.చేతన్ ఆలిండియా సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ సి.మధుసూదన శెట్టి తెలిపారు. సోమవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 8న అనంతపురం జిల్లా ఇటుకలపల్లిలోని అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన జేఎన్టీయూ ఆల్ ఇండియా సాఫ్ట్ బాల్ జట్టు ఎంపిక పోటీలలో బి.ఫార్మసీ మూడో సంవత్సరం విద్యార్థి యం.చేతన్ అత్యంత ప్రతిభ కనబరిచి ఆల్ ఇండియా పోటీలకు ఎంపికయ్యాడని తెలిపారు. ఈ సందర్భంగా ఆర్జియం విద్యా సంస్థల ఎండి శివరాం క్రీడాకారుడిని అభినందించారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ ముని శంకర్, అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

క్రీడా మైదానాలను అభివృద్ధి చేయండి

- డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జెసికి వినతి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఆడుదాం-ఆంధ్ర టోర్నీ సందర్భంగా నంద్యాల పట్టణంలో క్రీడా మైదానలను ఏర్పాటు చేసి అభివృద్ధి చేయాలని, పీఈటీ, కోచ్‌లను నియమించాలని డివైఎఫ్ఐ నాయకులు జాయింట్ కలెక్టర్‌ను కోరారు. సోమవారం స్పందనలో జెసిని డివైఎఫ్ఐ ప్రతినిధి బృందం శివ, సంజయ్, సాయి గోపాల్‌లు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఆడుదాం-ఆంధ్ర పేరుతో జరుగుతున్న క్రీడలను డివైఎఫ్ఐగా స్వాగతిస్తున్నామని, సరైన మైదానాలు, పిఈటిలు లేకుండా నిర్వహించడం సరైనది కాదన్నారు. వెంటనే రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పీఈటీల పోస్టులు భర్తీ చేసి ఆడుదాం-ఆంధ్రను నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో అనేక చోట్ల క్రీడా మైదానలు కబ్జాకు గురవుతున్నాయని, వాటిని పరిరక్షించాలని కోరారు. ఆడుదాం ఆంధ్ర టోర్నీలో ఇచ్చే సర్టిఫికెట్లకు ఏ మాత్రం విలువ ఉండదని, రిజిస్ట్రేషన్ క్రీడ సంఘాలతో సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరారు. గతంలో జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో గెలుపొందిన వారికి పెండింగ్‌లో ఉన్న నగదు ప్రోత్సాహకాలు వెంటనే చెల్లించాలని కోరారు. క్రీడాకారులను క్రీడలకు దూరం చేసే పే అండ్ ప్లే విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని కోరారు.

నేల బెలుం ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే, జెడ్పి చైర్మన్

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

కార్తీక మాసం సందర్భంగా కొలిమిగుండ్ల మండలం నేల బెలుం శైవ క్షేత్రాన్ని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డిలు సోమవారం సందర్శించారు. నేల బెలుం మల్లేశ్వర స్వామి కళ్యాణ బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరణాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, జిల్లా పరిషత్ చైర్మన్‌లు స్వామివారి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ధర్మకర్త బాల వెంకటరెడ్డి, చైర్మన్ నాగ మల్లేష్ రెడ్డిలు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డిని, కెపి రామ్మోహన్ రెడ్డిని, వైసిపి మండల కన్వీనర్ అంబటి గురివిరెడ్డిలను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైసిపి ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రామ్ మోహన్ రెడ్డి, నాయకులు పేరం సత్య నారాయణరెడ్డి, బందార్లపల్లె సర్పంచి శివరామిరెడ్డి, రామ చంద్రుడు, జయరామిరెడ్డి, దేవేంద్రరెడ్డి, రామంజనేయులు, ఇటిక్యాల చంద్రశేఖర్ రెడ్డి, బాలస్వామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్వామి వారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

స్వామి వారిని దర్శించుకుంటున్న జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

నాదెండ్ల మనోహర్ అరెస్ట్ అప్రజాస్వామికం : ఇరిగెల

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

జనసేన రాష్ట్ర పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్, ఇతర నాయకులను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని, అన్యాయమని ప్రశ్నించే గొంతుకలను ఈ ప్రభుత్వం అణచివేస్తుందని, నాయకులను వెంటనే విడుదల చేయాలని జనసేన పార్టీ ఆళ్లగడ్డ తాలూకా నాయకులు ఇరిగెల రాంపుల్లా రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక జనసేన కార్యాలయంలో మాట్లాడుతూ విశాఖపట్నంలోని టైకూన్ జంక్షన్ వాస్తు బాగాలేదని మూసివేయడంతో అక్కడి ప్రజలు చాలామంది ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యను పరిష్కరించాలని శాంతియుతంగా నిరసన తెలుపుతున్న రాష్ట్ర జనసేన నాయకులను అరెస్టు చేయడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు కూడా ప్రజలకు, ప్రతిపక్షాలకు లేకుండా ఈ ప్రభుత్వం ఉక్కు పాదంతో అణచివేయాలని ప్రయత్నం చేస్తుందని, ఎంత అణచివేత చేస్తే అంత ప్రతిపక్షాలు బలపడతాయని అన్నారు. ప్రజా ఇబ్బందులను గమనించి వెంటనే ఆ జంక్షన్‌ను తెరిపించాలని కోరారు. కార్యక్రమంలో జనసేన తాలూకా అధికార ప్రతినిధి ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి, ఆళ్లగడ్డ సమన్వయకర్త మైలేరి మల్లయ్య, ఇరిగెల సుధాకర్ రెడ్డి, మిద్దె రాం పుల్లయ్య, తాలూకా ఎస్సీ సెల్ నాయకులు డాలు రత్న మయ్య, పెసరాయి చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఇరిగెల రాంపుల్లారెడ్డి

కాచింతల క్షేత్రంలో భక్తుల రద్దీ

- లక్ష మందికి అన్నదానం
- పూజలు చేసిన ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రా రెడ్డి
- అలరించిన రేలారే రేలా కార్యక్రమం

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

కార్తీకమాసం కడ సోమవారంను పురస్కరించుకొని ఆళ్లగడ్డ ప్రాంతంలోని శివాలయాలు భక్తులతో కిటకిట లాడాయి. ముఖ్యంగా పట్టణ శివార్లలోని వకులానది ఒడ్డున వెలసిన కాచింతల క్షేత్రం భక్తులతో పోటెత్తింది. భక్తులు కాశీ విశ్వేశ్వర స్వామికి పూజలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాటు చేశారు. అలాగే వకులానది నుండి అవతల వైపుకు అన్నదానానికి వెళ్లేందుకు భక్తులకు నీళ్లలో బారికేడ్లు నిర్మించారు. భారీగా భక్తులు తరలి రావడంతో కాచింతల క్షేత్రంలో తిరుణాల వాతావరణం నెలకొంది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ రమేష్ బాబు ఆధ్వర్యంలో పోలీసులు పకడ్బందీ చర్యలు తీసుకున్నారు.

ఎమ్మెల్యే గంగుల పూజలు : కాచింతల క్షేత్రాన్ని ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి దర్శించుకుని పూజలు నిర్వహించారు. నిర్వాహకులు రంగేశ్వర్ రెడ్డి ఆలయ మర్యాదలతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికి పలికారు. కాశీ విశ్వేశ్వరుని దర్శనానికి వచ్చిన భక్తులకు మహాలక్ష్మి సంస్థల అధినేత రంగేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో దాదాపు లక్ష మందికి అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భక్తులకు స్వయంగా భోజనాలు వడ్డించారు. కాశీ విశ్వేశ్వర దర్శనానికి వచ్చిన భక్తులకు వినోదం కోసం నిర్వాహకులు ఏర్పాటు చేసిన రేలారే రేలా కార్యక్రమం అందరినీ అలరించింది.

భక్తులకు అన్నం వడ్డిస్తున్న ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రా రెడ్డి

రేలారే రేలా సభ్యులతో నిర్వాహకులు రంగేశ్వర రెడ్డి

వాటర్ ట్యాంక్ నిర్మాణాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

వైసిపి పాలనలోనే గ్రామాల అభివృద్ధి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బనగానపల్లె

వైసిపి పాలనలోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని యాగంటిపల్లె గ్రామంలో రూ. 32 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న ఓవర్ హెడ్ టాంక్ నిర్మాణాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. ట్యాంక్‌లో మంచి నీరు ను నింపడానికి బనగానపల్లె టౌన్ విద్యుత్ సరఫరాను అందిచేటట్లు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే దృష్టికి వైసీపీ నాయకులు బండి బ్రహ్మానందరెడ్డి, గ్రామ ప్రజలు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో శాశ్వతంగా తాగునీటి సమస్య పరిష్కరించడానికి రూ.32 లక్షలతో ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకును నిర్మిస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో లక్షలాది రూపాయలతో సిసి రోడ్లు వేసినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావించి రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ట్యాంకు నింపడానికి టౌన్ విద్యుత్ సరఫరాను అందిస్తామని ఎమ్మెల్యే హామీనిచ్చారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు శివ ప్రసాద్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, కళాధర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, ఎస్ శివరాం రెడ్డి, సర్వేపల్లి శివారెడ్డి, సర్వేపల్లి వెంకట్ రెడ్డి, మారం ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో ప్రపంచస్థాయి గుర్తింపు తెచ్చుకోవాలి

- జెడ్పి చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి యువతకు స్పోర్ట్స్ ఎంతో అవసరమని గుర్తించి ఆడుదాం-ఆంధ్రా పోటీలు నిర్వహిస్తున్నారని, ప్రతి ఒక్కరూ పాల్గొని ప్రపంచ స్థాయి గుర్తింపు తెచ్చుకోవాలని, ఉత్తమ క్రీడాకారుల ప్రతిభను గుర్తించేలా ఆడుదాం ఆంధ్రకు రిజిస్ట్రేషన్ చేయించాలని జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి సూచించారు. సోమవారం కొలిమిగుండ్లలోని ఎర్రబోతుల కార్యాలయం నందు క్రీడా సామాగ్రిని ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొలిమిగుండ్ల మండల పరిధిలోని అన్ని గ్రామాలలోని క్రీడాకారులు తమ గ్రామ పరిధిలోని సచివాలయం నందు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పేరం సత్యానారాయణరెడ్డి, గోపాల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాఘవరెడ్డి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణించిన విద్యార్థులను అభినందిస్తున్న మంత్రి బుగ్గన

చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి : మంత్రి బుగ్గన

ప్రజాశక్తి - బేతంచర్ల

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరిచి మంచిపేరు తీసుకురావాలని రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు. సోమవారం నాడు వైసీపీ కార్యాలయంలో బేతంచెర్ల పాలిటెక్నిక్ కాలేజీలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు, ప్రిన్సిపల్ లెక్చరర్స్‌ను మంత్రి కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బేతంచర్ల పాలిటెక్నిక్ చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు నంద్యాల పాలిటెక్నిక్ కాలేజీలో జరిగిన ఐపిఎస్‌జి క్రీడా పోటీల్లో విద్యార్థిని రూప చెస్ (చదరంగం), 100 మీటర్లు, 800 మీటర్లు రన్నింగ్ రేసులో ప్రథమ బహుమతిని, ట్రిబుల్ జంప్‌లోనూ మొదటి బహుమతి పొందడం జరిగిందన్నారు. అంతేకాకుండా బాలుర క్రీడల్లో విజయ్ కుమార్, విద్యార్థులు మంచి ప్రతిభ కనభరిచారన్నారు. ఈ సందర్భంగా క్రీడల్లో ప్రతిభను కనబరచిన విద్యార్థిని, విద్యార్థులను ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అభినందించారు. పాలిటెక్నిక్ కాలేజ్ చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు క్రీడల్లో రాణించడానికి అన్ని విధాలుగా ప్రభుత్వ సహాయ సహకారాలు అందిస్తుందని, ప్రతిఒక్కరూ ధైర్యంగా ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొంటూ విజయాలను సాధిస్తూ చదువులోనూ రాణించాలని మంత్రి విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎంపీ రాజేష్, మురళీకృష్ణ, లెక్చరర్స్ సుజాత సులోచన, షాజహాన్ తదితరులు పాల్గొన్నారు.

రజకుల బతుకులు 'తెల్ల'బడేదెన్నడో..?

- ప్రయోజనం లేని కార్పొరేషన్..
- నిరుపయోగంగా దోభీఘాట్లు
- పట్టించుకోని పాలకులు

ప్రజాశక్తి - చాగలమర్రి

పలువురు ధరించే వస్త్రాలను తెల్లగా ఉతికి ఇస్త్రీ చేసి వారినీ పది మందిలో హుందాగా కనిపించేలా చేసేవారు రజకులు. కానీ ఏళ్ళు గడుస్తున్నా అందరి మురికి బట్టలను తెల్లబడేలా శుభ్రం చేస్తున్న వారి జీవితాలు మాత్రం నేటికీ తెలబడడం లేదు. చాగలమర్రి మండల వ్యాప్తంగా సుమారు 150 రజక కుటుంబాలు ఉన్నాయి. వీటిలో సుమారు 140 కుటుంబాలు రజక వృత్తినే నమ్ముకుని జీవనం సాగిస్తున్నాయి. ప్రస్తుతం ఏటిలో, చెరువులో నీళ్ల లేకపోవడంతో బట్టలు ఉతకడానికి రజకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 1988వ సంవత్సరం జనవరి నెల 30వ తేదీన అప్పటి మంత్రి ఫరూక్, జిల్లా కేంద్ర సహకార సంఘం అధ్యక్షులు భూమ వీరా శేఖర్ రెడ్డి రజకుల బాధలను గుర్తించి రజకులకు ధోబిఘాట్లు ఏర్పాటు చేశారు. ధోబి ఘాట్ల వద్ద రెండు బోరు మోటార్లు ఏర్పాటు చేసి మంచినీటిలో అక్కడే ఆరబెట్టుకునేందుకు స్థలం కేటాయించారు. ప్రస్తుతము అవి పనిచేయకపోవడంతో బోర్లు ఎండిపోయి ఉన్న మోటారు చెడిపోవడం వల్ల నీరు లేక ధోబిఘాట్లని శిథిలమై అన్యాక్రాం తమయ్యాయి. కేవలము శిలాఫలము విద్యుత్ మోటాలకు సంబంధించిన రూము మాత్రమే శిథిలావస్థకు చేరుకొని ఉంది. గతంలో రజకుల ఇబ్బంది లను గుర్తించి భూమా వీర శేఖర్ రెడ్డి ఆదరణ పథకం కింద ఇస్త్రీ పెట్టెలను పంపిణీ చేశారు. ఎన్నికల సమయంలో నాయకుల తమ వద్దకు వచ్చి తమ పార్టీకి ఓట్లు వేసి గెలిపిస్తే మీకు ఇవి చేస్తాం అవి చేస్తాం అంటూ వాగ్దానాలు చేస్తూ మాయమాటలు చెప్పి ఎన్నికల తర్వాత పట్టించుకున్న పాపాన పోలేదని రజకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బట్టలు ఉతకడానికి నీటి సదుపాయం

అడ్డవాగు వద్ద నిరుపయోగంగా ఉన్న ధోబి ఘాట్ బోర్లు

లేకపోవడంతో సుమారు మూడు, నాలుగు కిలోమీటర్ల దూరం వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. అక్కడికి వెళ్లేందుకు గతంలో అయితే గాడిదలు ఉండేవని వాటిపై మూటలు వేసుకుని వెళ్లి ఉతికి ఆరబెట్టుకుని తిరిగి రైతులకు ఇచ్చేవాళ్ళు. ప్రస్తుతం గాడిదలు లేవు, తాము మోయలేక అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. కొన్నిచోట్ల నీళ్ల ఉన్నప్పటికీ ఆ నీటిలో గంటల తరబడి నీళ్లలో ఉండి బట్టలు ఉతకడం వల్ల కాళ్ళు పేలిపో వడంతో చేతులు తెల్లబడిపోయి వంకరలు కావడం కీళ్ల జబ్బులు వస్తున్నా యని పేర్కొన్నారు. గతంలో అనారోగ్యం గురైతే ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం చేసే వారిని ఇప్పుడు కార్పొరేట్ ఆసుపత్రుల్లో తెల్ల కార్డు చూపితే ఉచిత వైద్య సేవలు కూడా అందడం లేదని వాపోతున్నారు. అనేకమంది కాళ్ళు వంకర్లు పోవడం చేతులు పేలిపోవడం నడుములో, భుజాల నొప్పులతో తీవ్ర

శిథిలమై ఉన్న ధోబిఘాట్ రూము, ప్రారంభోత్సవ శిలాఫలకం

ఇబ్బం దులు పడుతున్నామని తెలిపారు. ఇస్త్రీ చేయాలన్న బొగ్గులు దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మూటలు కొని వాటి చేత ఇస్త్రీ చేయాలంటే ఆర్థిక భారం అధికమైందని తెలిపారు. ఓ ప్యాంటు చొక్కా ఇస్త్రీ చేస్తే కేవలం రూ.15 మాత్రమే ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ జీవితాలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయని వాపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రజకుల కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేసినప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేదని వాపోయారు. బ్యాంకుల ద్వారా రజకులకు రుణాలు మంజూరు చేసి ఇస్త్రీ పెట్టెలు తోపులు బండ్లు, గం గాలాలు వంటి వాటిని సబ్సిడీతో అందించాలని, రజకులకు రాజకీయ సామాజిక అన్ని రంగాలలో ప్రాధాన్యత కల్పించి కార్డులు ఇతర పరికరాలు చేయాలని పలువురు రజకులు కోరుతున్నారు.

సౌకర్యాలు కల్పించాలి : కష్టయ్య

దోబీ ఘాటు, విద్యుత్ సౌకర్యం మౌలిక సదుపాయాలను కల్పించాలి. బట్టలు ఉతికి, ఇస్త్రీ చేయడం వల్ల నడుము నొప్పి కీళ్ల ఇతర అనారోగ్య సమస్యలు వస్తున్నాయి. పనిచేస్తేనే పూట గడుస్తుంది. గతంలో మాదిరిగా బట్టలు కూడా ఎక్కువగా రావడం లేదు. రజక వృత్తి చేసే వారికి ప్రభుత్వం పెన్షన్ ఇన్సూరెన్స్ కార్డులు పంపిణీ చేయాలి.

ప్రభుత్వం ఆదుకోవాలి : సుబ్బరాయుడు

మండల వ్యాప్తంగా రజక వృత్తి చేసే వారందరికీ వాషింగ్ మిషన్, విద్యుత్ ఇస్త్రీ పెట్టె, తోపడు బండ్లు, ఉచిత విద్యుత్ సదుపాయాల వంటి సౌకర్యాలు ఇవ్వాలి.

దర్శనం అనంతరం బయటకు వస్తున్న స్పెషల్ చీఫ్ సెక్రటరీ

మల్లన్న సన్నిధిలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ

ప్రజాశక్తి - శ్రీశైలం

రాష్ట్ర రెవిన్యూ, దేవాదాయ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కరికాల్ వలవెన్ శ్రీశైల మల్లికార్జున స్వామిని, అమ్మవారిని దర్శించుకున్నారు. వీరు ముందుగా దర్శనం కోసం కృష్ణ దేవరాయ గోపురం వద్దకు చేరుకోగా ఇఒ పెద్దిరాజు. ఏఈఒలు, ఉబయ దేవాలయాల ప్రధాన అర్చకులు, వేదపండితులు, సంప్ర దాయ పద్ధతిలో స్వాగతం పలికారు. అనంతరం ముందుగా స్వామివారిని ఆ తరువాత అమ్మవారిని ప్రత్యేకంగా దర్శించుకున్నారు.

దోభీ ఘాట్ల నిర్మాణానికి స్థలం కేటాయించాలి

వినతి పత్రం ఇస్తున్న నాయకులు

ప్రజాశక్తి - పాములపాడు

పాములపాడు మండల పరిధిలోని గ్రామాల్లో రజకులకు ధోబి ఘాట్లను నిర్మించుటకు ప్రభుత్వం స్థలం కేటాయించాలని నియోజకవర్గ రజక ఐక్య సంఘం నాయకులు మురళీమోహన్, తాసిల్దార్ రత్న రాధికకు సోమవారం వినతి పత్రం అందజేశారు. స్పందించిన తాసిల్దార్ రత్న రాధిక ప్రభుత్వ భూమిని సేకరించి 5 సెంట్ల స్థలాన్ని రజకుల ధోబి ఘాట్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని వీఆర్వోలను ఆదేశించారు.

ఏడాదిలో 4 వేల టన్నుల రేషన్ బియ్యం పట్టివేత

- పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారి వెంకటరాముడు

ప్రజాశక్తి - చాగలమర్రి

రేషన్ పంపిణీ పరిశీలిస్తున్న జిల్లా అధికారి

ఉమ్మడి కర్నూలు జిల్లా పరిధిలో గత నాలుగు సంవత్సరాల కాలంలో 4వేల టన్నుల అక్రమ రేషన్ బియ్యం స్వాధీనం చేసు కోవడం జరిగిందని పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారి వెంకటరాముడు తెలియజేశారు. చాగలమర్రి పట్టణంలోని తహసీల్దారు కార్యాలయాన్ని సోమవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం పట్టణంలో జరుగుతున్న రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 1204 రేషన్ దుకాణాలు ఉండగా 351ఎండీయూ ఆపరేటర్లు ఉన్నారని వివరించారు. గ్రామాల్లో రేషన్ పంపిణీ సక్రమంగా జరిగేలా అన్ని రకాల చర్యలు తీసుకున్నామని ఆయన వివరించారు. గత నాలుగు సంవత్సరాల కాలంలో పట్టుబడిన శివేల టన్నుల రేషన్ బియ్యం వేలంపాట వేయడం జరిగిందని తెలిపారు. గతేడాది సీజన్లో నంద్యాల జిల్లాలో పండించిన జొన్న దిగుబడులు దాదాపు 3వేల టన్నులు కొనుగోలు చేసి నెల కాలంలో రేషన్ దుకాణాల ద్వారా ప్రజలకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ ఏడాది ప్రస్తుతం జొన్నలు కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని వివరించారు. జిల్లాలో రేషన్ పంపిణీలో భాగంగా దాదాపు 300ల టన్నుల కందిపప్పు వచ్చిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల సీఎస్ డీటీ ప్రసాద్, చాగలమర్రి డీటీ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

రైతు సంఘం అఖిల భారత కౌన్సిల్

సమావేశాలను జయప్రదం చేయండి : సిఐటియు

వాల్ పోస్టులను విడుదల చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి - ఆత్మకూరు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వలన రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక నష్టపోతున్నారని సిఐటియు జిల్లా అధ్యక్షులు వి. యేసు రత్నం, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల అధ్యక్షులు మా బాష, కార్యదర్శి వీరన్న కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి సుధాకర్‌లు అన్నారు. సోమవారం పట్టణంలోని స్థానిక సుదర్శన వర్మ భవన్ నందు ఈనెల 15వ తేదీన నుంచి 17 వరకు కర్నూలులో జరుగనున్న అఖిల భారత రైతు సంఘం కౌన్సిల్ సమావేశాల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకవైపు వ్యవసాయ పెట్టుబడులు పెరిగిపోతున్నాయని, మరోవైపు వ్యవసాయ రంగానికి ప్రభుత్వ సహకారం రోజురోజుకు తగ్గిపోతోందన్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు, వ్యవసాయ పనిముట్ల ధరలు పెరిగిపోయాయని వ్యవసాయంలో పెట్టిన పెట్టుబడికి తగినంత ఆదాయం రాకపోవడం వలన రైతుల అప్పుల ఊబిలో కోరుకొని పోతున్నారని ఆవేదన వ్యక్తంచ చేశారు. రైతుల దయనీయ స్థితిని ప్రభుత్వాల దృష్టికి తీసుకువచ్చేందుకు వారికి అండగా కార్మికులకు నిలబెట్టే ప్రయత్నంలో భాగంగా ఈనెల 15వ తేదీన కర్నూల్ నగరంలో జరిగే రైతు ప్రదర్శన బహిరంగ సభలో ఆత్మకూరు ప్రాంతంలోని రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికులు ప్రజలు మేధావులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నరసింహ నాయక్, సిఐటియు పట్టణ కార్యదర్శి రామ్ నాయక్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు జి నాగేశ్వరరావు, ఏ కిరణ్ కుమార్, అంబయ్య, రంగస్వామి, నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

పాములపాడు : ఈ సంవత్సరం ఖరీఫ్, రబీ సీజన్లో తగినంత వర్షాలు లేక రైతులు తీవ్రంగా నష్టపోయారని తక్షణమే పాములపాడు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి నష్టపరహాన్ని రైతులకు అందజేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి రామేశ్వరరావు, మండల కార్యదర్శి వెంకటేశ్వరరావు, కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సామన్నలు డిమాండ్ చేశారు. ఏపీ రైతు సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సంఘం ఆలిండియా కౌన్సిల్ సమావేశాలను, అనంతరం నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యం సి నారాయణ, ఎస్ ఆర్ రమణ, రంగస్వామి, బాల యేసు, వెంకటేశ్వర్లు, అంజలి, రఫిక్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

14న దళిత శంఖారావం

ప్రజాశక్తి - రుద్రవరం

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

ఈనెల 14వ తేదీన నంద్యాలలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో దళిత శంఖారావం సభా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నంద్యాల జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కొమ్మలపాటి రాజారావు తెలిపారు. సోమవారం ఆయన మాట్లా డుతూ మాజీ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆదేశాల మేరకు రాష్ట్రంలో నిత్యం దళితు లపై జరుగుతున్న దాడులు, హత్యలు, హత్యాచారాలు ధమనకాండలకు, దళిత వ్యతిరేఖ నిర్ణయాలకు నిరసనగా తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ విభాగం ఆధ్వర్యంలో 14వ తేదీన నంద్యాల జిల్లా కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో దళిత శంఖారావం సమావేశం నిర్వహిం చాలని పిలుపునివ్వడం జరిగిందన్నారు. కావున నాయకులు కార్యకర్తలు తప్పనిసరిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు దామోదరం నాగశేషులు, తెలుగు యువత ఉపాధ్యక్షులు మెట్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

రాతి దూలం పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

పసుపలలో రాష్ట్రస్థాయి రాతిదూలం పోటీలు

ప్రజాశక్తి - బనగానపల్లె

మండలంలోని పసుపల గ్రామ సమీపంలో ఉన్న శ్రీ గుండం మల్లికార్జున స్వామి దేవస్థానంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి రాష్ట్రస్థాయి రాతి దూలం పోటీలను ప్రారంభించారు. కార్తీక మాసం కడ సోమవారం మండలంలోని పసుపల గ్రామంలో గుండం మల్లికార్జున స్వామి దేవస్థానంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, వైసీపీ అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, నాయకులు చల్లా సూర్య ప్రకాష్ రెడ్డి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానానికి వచ్చిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి వైసిపి బనగానపల్లె మండల కన్వీనర్ సన్నాల జనార్ధన్ రెడ్డి, ఎంపీపీ మానసవీణ ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి రాష్ట్ర స్థాయి వృషభ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దం రెడ్డి, రామో మోహన్ రెడ్డి, ఎంపిటిసి మహేశ్వరమ్మ, పసుపల సర్పంచ్ మోహన్, శివచంద్ర ప్రసాద్ గౌడ్, ధర్మకర్త రాజేశ్వరప్ప, చిన్న రాజుపాలెం పాపన్న, ఈశ్వర్ నాయక్, రామస్వామి, రామయ్య గౌడ్, మాజీ ఎంపిటిసి నాగ శేఖర్, నందవరం సహకార సొసైటీ చైర్మన్ ఉపాధ్యక్షుడు కుల్లాయి స్వామి,ఆలయ ప్రధాన పూజారి మల్లికార్జున శాస్త్రి, భక్తులు పాల్గొన్నారు.

గిరిజన గూడెంలో బిసిజి టీకాలు

ప్రజాశక్తి - పాములపాడు

మండలంలోని వేంపెంట చెంచు గూడెంలో ఆత్మకూరు టీబీ యూనిట్ ఆధ్వర్యంలో క్షయ వ్యాధి, బీసీజీ టీకాపై సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. టిబి సూపర్వైజర్ రవికుమార్ మాట్లాడుతూ క్షయ వ్యాధి లక్ష ణాలను వివరిం చారు. బీసీజీ టీకాపై అవగాహన కల్పిస్తూ టీకా వేసుకోవడం వాల్ల క్షయ వ్యాధి రాకుండా కాపాడొచ్చని తెలిపారు. 60 ఏళ్ల పైబడిన వారు, 18 ఏళ్ల పైబడిన షుగర్ వ్యాధిగ్రస్తులు, సిగరెట్టు బీడీ అలవాటు ఉన్నవారు, క్షయ వ్యాధిగ్రస్తులకు క్షయ వ్యాధిగ్రస్తుని కుటుంబ సభ్యులకు, బీసీజీ టీకాను వేసుకోవాలని, ఇంటింటి సర్వేలో వైద్య సిబ్బందికి సహకరించాలని సూచించారు. ఎం.ఎల్.హెచ్.పి భారతి, తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలంలో పోటెత్తిన భక్తజనం

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైలం రోడ్లు భక్తులతో కిక్కిరిసిన దృశ్యం

కార్తీక మాసం నాల్గవ సోమవారం సందర్భంగా శ్రీశైల క్షేత్రంలో పెరిగిన భక్తుల సంఖ్యతో శ్రీశైలం ప్రధాన వీధులన్నీ భక్తులతో కిటకిటలాడుతు న్నాయి. కార్తీక మాసంలో శనివారం, ఆదివారం, సోమవారాలలో కార్తీక సోమవారం భక్తులు అత్యధిక సంఖ్యలో భక్తులు కిటకిటలాడుతున్నారు. గత మూడు రోజులుగా చలి తీవ్రత పెరిగినప్పటికీ చలిని లెక్కచేయకుండా తెల్లవా రుజామున మూడు గంటల నుండి పాతాళ గంగలో స్నానాల గురించి స్వామి అమ్మవారిని దర్శించుకునేందుకు క్యూలైన్లో వేచి ఉన్నారు. స్పర్శ దర్శనం ఆర్జిత సేవలు అభిషేకాలు నిలిపివేయడం వలన భక్తులు శీఘ్ర, అతి శీఘ్ర, ఉచిత క్యూలైన్లలో వేచి ఉండి స్వామి అమ్మవాలను అలంకారంలో దర్శించుకుంటు న్నారు స్వామి అమ్మవార్లను దర్శించుకునేందుకు మూడు, నాలుగు, గంటల సమయం పడుతుందని భక్తులు తెలిపారు. క్యూ కాంప్లెక్స్‌లో వేచి ఉన్న భక్తులకు అల్పాహారం అందజేస్తున్నారు. ఆత్మకూరు డిఎస్పి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. దేవస్థానం ఇఒ పెద్దిరాజు నిరంతరం క్షేత్ర పరిధిలో పర్యవేక్షిస్తూ ఉన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఆలయ అధికారులు తెల్లవారుజామున మూడు గంటలకి ఆలయ ద్వారాలు తెరిచి మహా మంగళహారతి అనంతరం భక్తులకు దర్శనానికి అనుమతిస్తు న్నారు. ఆలయానికి ఈశాన్య భాగంలో ఉన్న పుష్క రిణిలో లక్ష్య దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహి ంచారు. అనంతరం లక్ష్య దీపోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా ఓంకార హారతి,నాగహారతి, త్రిశూల హారతి, నంది హారతి, నిసింహ హారతి,సూర్య హారతి, చెంద్ర హారతి, కుంభ హారతి, నక్షత్ర హారతి, కర్పూర హారతి, వంటి హారతులు నిర్వహించారు. ఇందులో కార్యనిర్వహణాధికారి పెద్దిరజు ఏ ఈ ఒ లు,ఉబయ దేవాలయాల ప్రధాన అర్చకులు, వేదపండితులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. **కొలిమిగుండ్ల :** కొలిమిగుండ్ల మండలంలో బందార్లపల్లె సమీపంలోని నేల బెలుం మల్లేశ్వర స్వామి శైవక్షేత్రంలో కార్తీకమాసం కడ సోమవారం పురస్కరించుకొని ఘనంగా తిరుణాల నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖులు జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, అవుకు జడ్పిటిసి శ్రీలక్ష్మి, వివిధ గ్రామాల నాయకులు ఆలయానికి చేరుకుని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం స్వామివారి ఉత్సవ విగ్రహాలను బందార్లపల్లె గ్రామంలో పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. బందార్లపల్లె, మదనంత పురం, చింతలాయపల్లె, అంకిరెడ్డిపల్లె గ్రామస్తులు పాల్గొన్నారు. **అవుకు :** పట్టణంలోని కాశీ విశ్వనాథ స్వామి ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. తెల్లవారుజాము నుండే ఆలయం వద్ద భక్తులు కార్తీక స్నానాలు ఆచరించి దీపాలను వెలిగించారు. భక్తులకు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ నిర్వాహకులు చేపట్టారు.

విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి - నంద్యాలరూరల్

విద్యార్థిని విద్యార్థులతో హ్యూమన్ రైట్స్ సభ్యులు

నంద్యాలలోని నందమూరి నగర్‌లో స్టార్ నిరాశ్రయుల గృహంలో నీ విద్యార్థిని విద్యార్థులకు దుప్పట్లు స్వీట్లు హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సారథ్యంలో పంపిణీ చేశారు. ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సల్ సారథ్యంలో ప్రపంచ మానవ హక్కుల దినోత్సవ సందర్భంగా ప్రొద్దుటూరు మండలం చౌటుపల్లె గ్రామం వాస్తవ్యులు మేకల టీవీ వెంకటన్న స్టేట్ జాయింట్ సెక్రెటరీ నంద్యాలలోని నంద మూరి నగరనందుగల స్టార్ నిరాశ్రయుల గృహములోని విద్యార్థిని విద్యార్థులకు సోమవారం దుప్పట్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ ప్రెసిడెంట్ వరలక్ష్మి, రవి ప్రదీప్, శోభారాణి, కొత్తపల్లె ఎల్లయ్య, హ్యూమన్ రైట్స్ స్టేట్ సెక్రెటరీ జేష్ఠది రత్న రాజు మానవ హక్కులను గురించి పిల్లలకు వివరించారు. దేవిశెట్టి హరీష్ బాబు, స్టేట్ జాయింట్ సెక్రెటరీ బైసాని రవి ప్రకాష్, స్టేట్ యూత్ సెక్రటరీ పేరూరి విజయకుమార్, రాయలసీమ ప్రెసిడెంట్ నిచ్చెన మెట్ల రామయ్య, స్టేట్ జాయింట్ సెక్రెటరీ హాజరయ్యారు. అలాగే స్టార్ అనాథ పిల్లల గృహం నందు పిల్లలకు మానవ హక్కుల గురించి తెలియజేశారు.

ఎద్దుల బండలాగుడు పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - సంజామల

మండలంలోని అక్కంపల్లి పరిధిలోని నయనాలప్ప ఓంకారేశ్వరి తిరుణాలలో భాగంగా సోమవారం ఎద్దుల బండలాగుడు పోటీలను బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రారంభించారు. ఈ సంరద్భంగా ఆయన మాట్లాడుతూ ఎద్దుల పోటీలను రైతులు, ప్రజలు ఎంతో ఆసక్తిగా తిలకిస్తారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మలికిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, అక్కంపల్లి నాగిరెడ్డి, అక్కంపల్లి సర్పంచి కృష్ణారెడ్డి, అన్ని గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. అలాగే నయనాలప్ప క్షేత్రంలో ఈవో చంద్రుడు ఆధ్వర్యంలో అన్ని కార్యక్రమాలు సక్రమంగా జరిగాయి. ఎస్సై ప్రతాప్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు. మహిళలు ఓంకారేశ్వరిని దర్శించుకుని పూజలు చేశారు.

నైనాలపక్షేత్రంలో ఎద్దుల పందాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

విజ్ఞాన యాత్రను బహిష్కరించిన కౌన్సిలర్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

మాట్లాడుతున్న కౌన్సిలర్ ఖండే శ్యాంసుదర్ లాల్

నంద్యాల మున్సిపాలిటీ ఆధ్వర్యంలో కౌన్సిలర్లకు చేపట్టిన విజ్ఞాన యాత్రను 12వ వార్డు కౌన్సిలర్ ఖండే శ్యాంసుందర్ లాల్ బహిష్కరించారు. తన వార్డులో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి మున్సిపల్ అధికారులు ప్రోటోకాల్ పాటించకపోవడం, స్థానిక కౌన్సిలర్ అయిన తనను పిలవకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. అధికారుల చర్యలకు నిరసనగా కౌన్సిలర్ల విజ్ఞాన యాత్రను బహిష్కరిస్తున్నట్లు శ్యాం సుందర్ లాల్ వెల్లడించారు. సోమవారం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇతర వార్డులలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు పిలిచే అధికారులు తన వార్డులో జరిగే కార్యక్రమాలకు ఎందుకు పిలువలేదని అధికారులను ప్రశ్నించారు. ప్రతిపక్ష, స్వతంత్ర కౌన్సిలర్‌లకు ప్రోటోకాల్ వర్తించదా అని ప్రశ్నించారు. ఉద్దేశ్య పూర్వకంగానే తనను పిలువలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే విజ్ఞాన యాత్ర పేరుతో కౌన్సిలర్‌లకు చేపట్టిన టూర్‌ను బహిష్కరిస్తునట్లు తెలిపారు. కౌన్సిల్‌లో తీర్మానించిన వాటికే దిక్కు లేదని, కేరళలో జరిగిన సాలీడ్ వెస్ట్ మేనేజ్మెంటూ, అక్కడ అభివృద్ధిని చూసి ఇక్కడ అభివృద్ధి చేస్తామంటే ప్రజలు నమ్మరని, కేవలం విహార యాత్ర కోసం అభివృద్ధిని సాకు చూపుతున్నారని, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు.

జనవరి 1 నుండి

నల్లమల అడవుల్లో పూర్తిగా ప్లాస్టిక్ నిషేధం

- రేంజ్ అధికారి శ్రీపతి నాయుడు

ప్రజాశక్తి - రుద్రవరం

మాట్లాడుతున్న రేంజ్ అధికారి శ్రీపతి నాయుడు, డిఆర్‌ఓ ముత్తుజ

2024 జనవరి 1 నుంచి అహోబిలం నల్లమల అడవుల్లో పూర్తిగా ప్లాస్టిక్ వస్తువులను నిషేధించినట్లు రుద్రవరం ఫారెస్ట్ రేంజ్ అధికారి శ్రీపతి నాయుడు తెలిపారు. సోమవారం ఆయన స్థానిక ఫారెస్ట్ కార్యాలయంలో విలేకరులతో మాట్లా డారు. అహోబిలం నల్లమల్ల అడవుల్లో ఎగువ అహోబిల లక్ష్మీ నరసింహ స్వామి, పావన లక్ష్మీ నరసింహస్వామి, క్షేత్రాలు ఉన్నందున భక్తులు ప్రతిరోజూ అధిక సంఖ్యలో వెళ్లి క్షేత్రాలను దర్శించు కుంటున్న సమయంలో ఎక్కువగా ప్లాస్టిక్‌తో తయారుచేసిన కవర్లు ఇతర వస్తువులను ఉపయోగి స్తున్నారన్నారు. దారిలో వీటిని ఎక్కడ పడితే అక్కడ పడవేస్తుండటంతో అడవుల్లో సంచరించే జంతువులు వన్యప్రాణులు వీటిని తినడం వల్ల మృత్యువాత పడుతున్నాయన్నారు. అంతేకాకుండా అడవుల్లో ప్లాస్టిక్ తో తయారు చేసిన వస్తువులను ఎక్కడపడితే అక్కడ పడవేయడం వల్ల వర్షాలు కురిసిన సమయంలో నీరు భూమిలోకి వెళ్లకుండా వాగులు వంకల ద్వారా బయటకు వెళ్లడం ద్వారా భూగర్భ జలాలు అడుగంటుతున్నాయన్నారు. అందువల్ల అహోబిలం నల్లమల అడవుల ప్రాంతాల్లో పూర్తిగా ప్లాస్టిక్ నిషేధించడం జరిగిందన్నారు. ఎవరైనా ప్లాస్టిక్ తయారుచేసిన వస్తువులను కవర్స్ ను అడవులకు తీసుకొని పడ వేస్తే అటువంటి వారికి జరిమానా విధించడం జరుగుతుందన్నారు. అందువల్ల ప్రయాణికులు, భక్తులు, బాటసారులు, ఫారెస్ట్ అధికారులకు సహకరించి ప్లాస్టిక్ నిషేధానికి సహకరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో అహోబిలం డిప్యూటీ రేంజ్ అధికారి ముత్తుజ సిబ్బంది పాల్గొన్నారు.

IN THE COURT OF THE 3rd ADDITIONAL JUNIOR CIVIL JUDGE: KURNOOL

I.A.No.88/2023 in O.S.No.1319/2022

Sri. Asavadi Jagajjeevan and 3 others
…Petitioners /Plaintiffs.

-Versus-

Sri. Singasani Jagadeswar Reddy
…Respondent/Defendant

NOTICE TO RESPONDENT

Singasani Jagadeswar Reddy S/o S.Venu Gopal Reddy, Business, R/o Bethamcherla village Post, Dhone Mandal, Kurnool District, Now Nandyal District.

Where the above named petitioners filed the above petition under Order 6 Rule 17,Read with 28 of Civil Rules of Practice to amend the Plaint and the same is posted to 30-1-2024 for your appearance.

Therefore, you being the Respondent is hereby summoned by way of this Publication to appear before this Honourable Court on 30-1-2024 at 10.30 A.M in person or through your Advocate, without fail, falling which you will be made set ex parte and the petition will be decided in your absence.

BY ORDRER OF THE HON'BLE COURT
Date of hearing :30-01-2024

C.WAHEEDULLAH KHAN,
M.SHAFIULLA ANSARI,
ADVOCATE FOR PETITIONERS
KURNOOL

మహారాజ శ్రీ కర్నూలు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి గారి కోర్టులో

ఐ.ఎ.నెం.100/2023 ఇన్ ఓ.యస్.నెం.25/2019

సిటి యూనియన్ బ్యాంకు లిమిటెడ్ కర్నూలు.
…అర్జీదారు/వాది

-వర్సెస్-

బైసాని సుధీర్ మరియు ఇతరులు.
…రెస్పాండెంట్లు/ప్రతివాదులు

5వ. రెస్పాండెంటుకు నోటీసులు

శ్రీమతి సరస్వతిదేవి భర్త యస్.చంద్రయ్యగుప్త,
ఇంటి.నెం. 2/15,నియర్ సెగు తియోటర్,
కొండపేట, డోన్, కర్నూలు జిల్లా, ఎ.పి.

పైనెంబరు దావాలో అర్జీదారు/వాది, రెస్పాండెంట్లు/ ప్రతివాదులు అయిన మీపైన దావా దావా దాఖలు చేసినారు. ఇందులో అర్జీదారులు పై దావాలో దావా షెడ్యూలు డాక్యుమెంటును కనబరస్తూ చేస్తూ అర్జీదాఖలు చేయుటలో అలస్యమును మన్నించ మని కోరుతూ అర్జీదాఖలు చేసినారు. ఇందులో 5వ రెస్పాండెంటు/ప్రతివాది అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 20-12-2023 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు అడ్వకేటు ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా :20-12-2023

డి.ఎ.అనీష్ అహమ్మద్,
అర్జీదారు పరం అడ్వకేటు,
కర్నూలు.